Volume IV - Issue IV
April 2021

# విద్యార్థి వెలుగు



## సరైన ఎంపిక

సంపాదకీయం

# విశ్వాసి ప్రాధాన్యత



"మీకు సరైన జీవితం భాగస్వామి దొరకడం లేదా? దిగులొద్దు, వెంటనే మా వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకొండి" అని మ్యారేజ్ బ్యూరోస్ ప్రకటనలు. "మేము గత ఆరేళ్ళుగా సహజీవనం చేస్తున్నాం. సమాజం ఏమనుకుంటుందోనని ఆలోచిస్తూ కూర్చుంటే, సమాజం నా బాగోగులు చూసుకోదుకదా! అయినా, మా స్వేచ్ఛను, సంతోషాల్ని కాదనే అర్హత ఎవరికీలేదు'' అని లివ్ ఇన్ రిలేషన్‌లో ఉన్న అక్షయ్, అశ అంటారు."నువ్వు, నేను ఒకే చర్చ్‌కి వెళతాము, మనిద్దరి ఆలోచలు దాదాపుగా కలుస్తున్నాయి, ప్రక్క ప్రక్క కంపెనీల్లో పనిచేస్తున్నాము, మనిద్దరం వివాహం చేసుకుంటే బాగుంటుందేమోననిపిస్తుంది" అని రాజేష్, రేఖల ఆలోచన. "వివాహంలో ఏ-ఏజ్, బి-బ్యూటీ, సి-క్యాస్ట్, డి-డౌరీ, ఇ-ఎకానమీ.. వీటితో పాటు సాంప్రదాయాలు మాకు చాలా ప్రాముఖ్యమని అంటారు సగటు భారతీయ తల్లిదండ్రులు, నామకార్థ క్రైస్తవులు.

వివాహ వ్యవస్థ దేవుని మనస్సులోనుంచి వచ్చిన పరిశుద్ధ తలంపు (ఆది 2:18). ఒక విశ్వాసి దేవుని చిత్తానుసారంగా మరో విశ్వాసినే వివాహం చేసుకోవాలి (2 కొరింథీ 6:14). దీనిని ఆషామాషీగా ఎంచి, స్వార్థపూరింతంగా ఆలోచించి అడుగులు వేస్తే అది ఘోర విపత్తుగా పరిణమించి, కన్నీరు, వేదన, అవమానం మిగులుస్తుంది. ఈ విషయంలో తప్పటగులు వేసి జీవితాంతం క్రయం చెల్లిస్తున్న విశ్వాసులు ఎందరో! దేవుని వాక్యానికి విరుద్ధంగా వ్యక్తిగత ప్రయోజనాలకోసం, అవిశ్వాసితో జరిగిన వివాహం ఎంత నష్టాన్ని తీసుకొచ్చిందో ఆహాబు, యెజెబెలు జీవితాల్ని పరిశీలిస్తే మనకు అర్థమవుతుంది.

రాజ కుటుంబాల మధ్య జరిగే వివాహాలు "రాజ్య స్థిరత్వానికి, వాణిజ్య సంబంధాలకు, శాంతి, రక్షణ, నిర్మాణం వంటి వాటికి ఎంతో దోహదం చేస్తాయి." ఇశ్రాయేలు రాజైన ఆహాబు, సీదోనీయులకు రాజైన ఎత్బాయలు కుమార్తె యెజెబెలును వివాహం చేసుకున్నాడు. రాజకీయ, ఆర్థిక కోణంలో చూసినప్పుడు, యెజెబెలుతో అహాబు వివాహం సరియైనదే. ఈ వివాహం ద్వారా సీదోనీయులతో వాణిజ్యం పెంపొందించుకోవచ్చు. అనేక ప్రయోజనాలను నెరవేర్చవచ్చు. అయితే, ఈ వివాహం అనైతికమైనది. ఎందుకంటే, అహాబు యెజెబెలును తన భార్యగా చేసుకొని ఆమె ఆరాధించే బయలును సేవించడమే కాకుండా, బయలును ఆరాధించడానికి షోమ్రోనులో ఒక బలిపీఠాన్ని నిర్మించి యెహోవాకు కోపం కలిగించాడు.

అహాబు యెహోవాను నమ్మినప్పటికీ, యెజెబెలు తనవైపుకు త్రిప్పుకొని ఆహాబుతో పాటు అనేకమంది ఇశ్రాయేలీయులు కూడా బయలును ఆరాధించేలా చేసింది. యెజెబెలు యెహోవాను ద్వేషించి ఆయన ప్రవక్తలను చాలామందిని చంపించింది. మిగిలిన ప్రవక్తలు ఆమె చేతుల్లో చావకుండా ఉండడానికి గుహల్లో దాక్కోవలసి వచ్చింది. యెజెబెలు ఏదైనా కావాలనుకుంటే దాన్ని పొందడానికి వ్యక్తులను చంపడానికి కూడా వెనుకాడేది కాదు. వ్యక్తిగత, రాజకీయ ప్రయోజనాల కోసం, విగ్రహారాధికురాలితో జరిగిన వివాహం ఎంత భయోత్పాతాన్ని సృష్టించింది! దేవునిమీద ఆధారపడకుండా జరిగే వివాహాలు ఎలా ఉంటాయో అని చెప్పడానికి ఇదొక ఉదాహరణ.

అయితే, వివాహం చేసుకునే విషయంలో విశ్వాసి ప్రాధాన్యత ఏమిటి? సాధారణంగా లోకంలో జరిగే వివాహాల్లో పెండ్లి చూపులు, ఎంగేజ్‌మెంట్, వివాహం అనే ఈ క్రమం ఉంటుంది. ఈ క్రమాల్లో విశ్వాసి క్రమం ఏమిటి? మొదట తన జీవితంలో దేవుని వాక్య విలువలకు, దేవుని చిత్తానికి అత్యంత ప్రాధాన్యత నివ్వాలనే వ్యక్తిగత తీర్మానం కలిగి ఉండాలి. ఒక ప్రపోజల్ వచ్చినప్పుడు మొదట దేవుని చిత్తాన్ని స్పష్టంగా తెలుసుకొని దాని ప్రకారం ముందుకు సాగాలి. అవసరమైతే దేవుని కొరకు నిలబడే విషయంలో వెలచెల్లించడానికి కూడా సిద్ధపడాలి. నా జీవితంలో దేవుడే ఘనత పొందాలి అనే లోతైన కోరిక కలిగిన ఏ వ్యక్తినీ దేవుడు నిరాశపరచడు.

తల్లిదండ్రులు, బంధువులు, పరిస్థితులు, మధ్యవర్తుల ఒత్తిడి, వయస్సు మీరిపోతుందేమోనన్న భయంతో దేవుని చిత్తాన్ని కాదని ప్రలోభాలకు లొంగిపోతే సాక్ష్య జీవితాన్ని కోల్పోతాం. తర్వాత వైవాహిక జీవితంలో చోటు చేసుకోనే సంఘటనలకు ఇతరుల్ని నిందించినా ప్రయోజనం ఉండదు. దారి తప్పాలంటే ఒక్క అడుగు ప్రక్కకు వేస్తే చాలు. దారిలో ఉండాలంటే దేవుని చిత్తాన్ని చేస్తే చాలు. దేవుని మౌలిక సూత్రాలకు లోబడి వివాహంలో ప్రవేశిస్తే అదొక అద్భుత దైవిక అనుభవం, ఆనంద ప్రవాహం, ఆత్మీయ, మానసిక, శారీర ఏకత్వానికి దారితీసే మార్గం. గనుక దేవుని చిత్తాన్ని జరిగించి ఆయన ఆశీర్వాదాన్ని మన జీవితాల్లో సమృద్ధిగా పొందుకుందాం!

**- కె. జాన్ భూషణం**

మేనేజింగ్ ఎడిటర్

APRIL 2021
VIDYARTHI VELUGU
A publication of the UESI-TS Publication Trust

# విషయ సూచిక

| | |
|---|---|
| Equally Yoked | 4 |
| డోంట్ మ్యారీ యువర్ డ్రీమ్స్ | 7 |
| Carrer after Marriage | 10 |
| Me 2 We | 13 |
| ఇదిగో ఈ మన్యుష్యుడు | 16 |
| నిర్మల్ | 17 |
| పునరుత్థానం | 18 |
| అక్సా | 19 |
| జాన్ సంగ్ | 28 |
| అంతరంగం | 32 |

## EDITORIAL BOARD

Editor and Publisher:
Mr. Sudhir Kumar Gaddam, Hyderabad.
Managing Editor:
Mr.K.John Bhushanam, Hyderabad.
Litt. Dept. Secretary: Mr.Nani Babu, Hyderabad.
**Members:**
Dr. Mercy Sujatha, Hyderabad.
Mrs. Ruth Vinay, Rangareddy.
Mr. Michael Fernandez, Hyderabad.
Mr. Simon, Hyderabad.
Mr. Enoch.Y., Khammam.

## UESI-TS Account Details

Name - UESI-TS
Bank - State Bank of India
A/C No - **35233350086**
Branch - Bowrampet
IFSC code - SBIN0020437
Kindly inform the office after depositing amount to Ph. 7386598974

## VV & LITERATURE Account Details

Name - UESI PUBLICATION TRUST
Bank - Canara Bank
A/C No - **0624101037187**
Branch - East Maredpally, Secunderabad
IFSC code - CNRB0000624
Kindly inform the office after depositing amount to Ph. 9491595765

**Note:** This account is only for VV & Literature purchases

Themes for

**May'21 : Church**
**June'21 : Importance of Literature**


**Note: Please send your write-ups on or before 15th of every month to editorvv2018@gmail.com**

## పాఠకుల స్పందన....

ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు మనవి.
ప్రతినెల వివిలో వచ్చే ఆర్టికల్స్ మీద మీ సూచనలను, నేర్చుకున్న విషయాలు **పాఠకుల స్పందన....** కు editorvv2018@gmail.com లేక 9491595765 (వాట్సాప్) ద్వారా పంపించగలరు



For Singles



# Equally Yoked

- BOAZ and VIJAYA

The idea of marriage was born in the loving heart of God for the blessing and benefit of mankind. Waren.W.Wiersbe says, “When God performed the first marriage in the Garden of Eden, God wanted a suitable companion for Adam and gave someone who is his equal”. Here we need to understand the word ‘equal’ in terms of physical, intellectual, emotional and spiritual aspects.

Though God had established the institution of marriage with a noble purpose, the first couple failed God and brought pain and suffering into the world. But God did not change His plan of establishing the institution of marriage to rule over the creation. Such is the importance that God has given to this institution of marriage. Unless

## “The one chosen to be a life partner should share the faith of the one choosing.

God specifically directs a person not marry, it is suggested to every man and woman to get marry by following the norms prescribed in the law of land pertaining to age and dowry etc.

In Old Testament period, very categorically, God instructed Israelites, that they should not marry the non-Israelites where they live and informed the consequences they would face due to such type marriages (Deut 7:3,4) .Once again, the Israelites disobeyed the commandments of God and they made God to grieve by marrying the ungodly. But God did not change His plans pertaining to marriage. In this context also we can understand how much importance God has given to the institution of marriage and the purpose of marriage.

When it comes to the New Testament period, very strict institutions have been given to the believers of Jesus Christ regarding the marriage and the pattern marriage one should follow .The one chosen to be a life partner should share the faith of the one choosing.

In 2 Corinthians 6:14-16, Paul makes the point of graphic analogy, “do not be yoked together with an unbeliever. For what do righteousness and wickedness have in common? What does a believer have in common with an unbeliever?” The statement picturizes an Ass and an Ox yoked together on a plow. The two animals have a different gait and movements and such a partnership leads to chaffing and irritation. This is what happens in a marriage if a keen believer marries an unbeliever. The one chosen to be a life partner should share the faith of the one choosing.

Since God has been very particular regarding the institution of marriage, the young believers who are seeking for a life partner need to understand how much importance and attention one should give for marriage and what should be the priorities in choosing the marriage partner .Those in Christ have become the righteousness of God (II Corinth 5:21), and those who don’t believe in Christ still in their old nature and a believer is God’s temple on earth for this reason the two cannot and must not be joined together,they must separate themselves from any kind of formal binding relationship with unbelievers.

### Some Non- negotiable principles for young believers seeking for marriage

### Believer in Christ essentially should marry a believer

It does not mean that this sort marriage would have no ups and downs. The common convictions they have would keep the couple together in spite of the troubles they face in their marriage.

### Caste and family background shouldn’t be a barrier

Many believers are reeling under the influence of caste. Under normal circumstances the influences of caste is very less among believers but when the subject like marriage comes caste seems to be playing a vital (destructive) role. If a believer doesn’t accept another

believer from other communities as life partner, how can the Church be called the Body of Christ?

### Not expecting dowry or gifts

A believer should not expect any material or monetary benefits from the woman's family during or after marriage. For lavish spending on marriage celebrations taking gift or money in the name of sharing marriage expenses is not acceptable.

### Praying and finding God's plan for marriage

Seeking guidance from the Lord for whom to marry, when to marry and how to marry is immanent. Laying foundation for marriage on solid ground such as prayer and promises of God would keep the marriage from external threats and internal weaknesses.

### Approval of parents

As far as possible waiting for approval of parents in case of opposition is highly appreciable. This would dispel the negative thinking of parents and the society to some extent to accept the proposal.

### Negotiable issues for marriage

1. Physical compatibility except major deformity.
2. Education and intellectualcompati-bility.
3. Church and fellowship background unless based on wrong doctrines.
4. Employment/Business (Male should earn to provide for the family needs)
5. Age compatibility to certain extent can be over looked.

In EU and EGF circles balancing and constructive teaching is being imparted to young believers to take godpleasing decisions to be equally yoked. Many graduates have been good role models in making bold decisions to please God. But now-a-days many young graduates are faltering at the time of marriage in the guise of satisfying parents, relatives, society and poverty etc. It is ample clear that to be a stake holder in God's eternal plan to accomplish God's desire in one's life a believer in Christ should marry a believer'. It is mandatory, because unequally yoked people can never please God and never achieve oneness ,may be achieved only togetherness. Their marriage might appear very successful and having a degree of personal happiness but it will never reach the potentialities of fulfillment that would be possible in God's blessing were upon it.

Dr. Billy Graham,a profound Christian preacher wrote, "The perfect marriage is a union of three persons – a man, a woman and God! That is what makes marriage holy. Faith in Christ is the most important of all principles in building a happy marriage and a happy home."

Some young believers think that their unbelieving wives/husbands can be won for Christ by their life style but the reality is that many Christian couple having this kind of misconception miserably failed to reach conscience the area of spiritual and many major issues.This can lead to conflicts and an unhappy marriage.

In no situation the cost of discipleship is more evident than in a marriage where one partner is a Christian and the other is not •

**Boaz and Vijaya**, are involving as a family in Mangalagiri EGF, AP.










# డోంట్ మ్యారీ యువర్ డ్రీమ్స్

– డా.కె.శామ్యూల్, కె.క్రాంతి రేఖ

సాధారణంగా ప్రతి ఒక్కరు భవిష్యత్తును గూర్చి కలలు కంటారు. ఎలాంటి కల కనని వారుండరేమో. కలను కేంబ్రిడ్జి డిక్షనరీ ఈ విధంగా నిర్వచిస్తుంది – "నిద్రపోతున్నప్పుడు మనస్సులో జరిగే లేక జరగాలనుకున్నా జరగడానికి అవకాశం ఉండనటువంటి సంఘటనల లేదా చిత్రాల శ్రేణి/ ఎంతో ఆశించినప్పటికీ జరిగే అవకాశం లేనటువంటి ఒక సంఘటన లేదా పరిస్థితి అయినా కావచ్చు". భవిష్యత్తును గూర్చిన కలలు మరియు జీవిత భాగస్వామిని గూర్చిన కలలు కనటం సహజమే. విశ్వాసులైన అవివాహితులలో కూడా బయటకు చెప్పే కలలు, బయటకు చెప్పని కలలు ఉంటాయి.

## అన్యులకుండే కలలు

### యవ్వన పురుషులకు వివాహ విషయంలో ఉండే కలలు

అందం, మంచి రంగు, ఆస్థి, డబ్బు, ఒకే కులం, ఎత్తు, స్టయిలిష్, సింపుల్, ఉద్యోగం ఉన్న అమ్మాయి, ఒకే రంగం, ఆశించినంత కట్నం, చదువు, కుటుంబ స్థితి, పేరు, మంచి పద్ధతులు, జ్ఞానం, ఒక్కతే కూతురు, తనవైపు వారందరు నచ్చే అమ్మాయి మొదలైనవి.



> “ మన కలలను నెరవేర్చుకొనుటకు కాక ప్రభువు కోరికను నెరవేర్చుటకు వివాహము చేసుకోవాలి.

**యవ్వన స్త్రీలకు వివాహ విషయంలో వుండే కలలు**

ప్రభుత్వ ఉద్యోగం, సాఫ్ట్‌వేర్ ఉద్యోగం, చూడచక్కని రూపు, తగినంత బ్యాంకు బాలన్స్, ఆస్తులు, కారు, ఇల్లు, పేరు, ఆధునికత, స్టైలిష్ లైఫ్, ఒక్కడే కుమారుడు, అత్తమామలు ఆడబిడ్డలు లేని వ్యక్తి, ఒకే కులం, విద్యావంతుడు, తెలివైన, తన వారందరికీ నచ్చే వ్యక్తి, సిటీలో ఉద్యోగం మొదలైనవి. వివాహానికి ముందే భాగస్వామి ఎలాంటి వారో తెలుసుకోవడానికి కలసి సహజీవనం చేయడం, ప్రేమ కలాపాలు, డేటింగ్ సామాన్యం అయిపోయింది.

**విశ్వాసులకుండే ప్రాధాన్యతలు**

సహోదరులకైతే, 'రక్షణ', కనీస విద్య (యూ.జి/పీ.జీ), స్పష్టమైన దర్శనం మరియు ఇతర అంశాలూ ఉంటాయి.

సహోదరీలకైతే, 'రక్షణ', తనకంటే అధిక విద్యార్హత, ఆత్మీయత, విశ్వాసం, స్పష్టమైన దర్శనం ముఖ్యమైనవిగా మరియు ఇతర అంశాలూ ఉంటాయి.

**నేటి ఇ.యు విశ్వాసుల వివాహాలు**

నేటి విశ్వాసులు కూడా అన్యుల వలె చాలా కలలు కలిగి ఉంటున్నారు. పైవన్నీ లేకపోయినా కొన్ని కలలైనా ఉంటున్నాయి. అబ్బాయి, అమ్మాయి మరియు వారి తలిదండ్రుల అంచనాలు లేక కలలు ప్రకారం ఉంటేనే వివాహానికి అంగీకరిస్తారు. లేకపోతే సమయం కావాలని, కొన్ని రోజుల్లో నిర్ణయం చెప్తామని, ఇంట్లో వారిని అడిగి చెప్తామని అంటారు.

కొందరి ఎక్స్పెక్టేషన్స్ రీచ్ అవుతాయి అనుకుంటే వారంలో పెండ్లి ఫిక్స్ చేసుకుంటారు (ఒకే ఒక వాక్యం ఆధారంగా) మరియు నెలలోపే పెండ్లి చేసుకుంటారు. మరికొందరికైతే నిర్ణయాలలో ప్రభు నడిపింపు లేక నెలల సమయం తీసుకుంటారు.

దూర సంబంధాలు వద్దని, ఒకే కులమైతే ఎటువంటి ఇబ్బందులు ఉండవని చెప్తూ కుల కలలు నెర వేర్చుకొనే సంస్కృతి తెలుగు మాట్లాడే యు.ఇ.యస్.ఐ సభ్యులలోకి చొరబడి ప్రభువును ఎంతగానో బాధ పెట్టుచున్నది.

జీవితంలో ఒక మంచి వ్యక్తిని వివాహమాడాలన్న కోరిక అందరికి ఉంటుంది. "మంచి వ్యక్తి" అనేది ఒక విగ్రహం అవుతుంది. అలా నటించి వివాహం చేసుకోవటానికి కూడా దారితీస్తుంది. మన కలలను నెరవేర్చుకొనుటకు కాక ప్రభువు కోరికను నెరవేర్చుటకు వివాహము చేసుకోవాలి.

పెండ్లికి ముందే ఆమె/అతను నాకు సరిపోయిన వ్యక్తియని, నా కొరకే పుట్టారని అనుకుంటారు గాని ఆ విషయం వివాహం తరువాత మాత్రమే తెలుస్తుంది గాని పెండ్లికి ముందు కాదు (గలతీ 6:7).

అనుకోకుండా/అకస్మాత్తుగా/ఆశించినట్లుగా వచ్చిన విదేశీ సంబంధాలను వెంటనే అంగీకరించి కలల వెంటబడి వెళ్లి/కలలభూమిలో అడుగుబెట్టిన కొన్ని రోజుల తరువాత ఇది దేవుని చిత్తమేనా అని ఆలోచిస్తూ మోసపోయిన విశ్వాసులు కూడా ఉన్నారు.

అన్యులు ఎంత మంచి వారైనా ఎంత అందంగా ఉన్నా, ఆస్థి ఉన్నా, మాట ఇచ్చిన, ఆ నిర్ణయాలు, కలలు వాక్యం విరుద్ధం (ఎజ్రా 9:2, 1 కొరింథీ 7:12-16). జాలిపడి, పెద్దలు మాట ఇచ్చారని, పరువుకోసమని, కుటుంబీకులు చనిపోతామని బెదిరించారని, మేనమామ కొడుకు/కూతురు అని,

ఆ వ్యక్తి చాలా నచ్చాడని వివాహానికి అంగీకరించడం ఎంత వరకు వాక్యానుసారం? అన్యులను వివాహమాడే విశ్వాసులు వివాహం తరువాత భాగస్వామిని మార్చుకుంటామనుకొని, తమ కలలను వివాహం చేసుకొని నిజ జీవితంలో అసంతృప్తికి, నిరాశకు, శ్రమలు, కన్నీళ్లకు లోనవుతుంటారు. ఆ నిర్ణయాలు ప్రభువుకు వ్యతిరేకమని వాక్యం చెప్తుంది (యాకోబు 4:4, 2 కొరింథీ 6:14-18, ఎఫెసీ 5:7).

## మాదిరియైన విశ్వాసులు

ఇట్టివారు ప్రభు చిత్తం కొరకు ఎదురు చూస్తారు. కొందరి జీవితాలలో దేవుడు ప్రూనింగ్ (కత్తెరింపు) చేస్తుంటారు. అలా చేయబడినవారు కలలు లేక ఆశల అనుసరించి వివాహం చేసుకొనరు. వాటన్నిటిని దేవుని చిత్తానికి అప్పగిస్తారు. కొందరు విశ్వాసులైతే గట్టి నిర్ణయం తీసుకొని తమ కలలను పక్కన పెట్టి ప్రభుచిత్తం జరిగించి వివాహానంతరం తమ సొంత ఊరి పొలిమేరలను కూడా దాటి లోపలికి వెళ్లలేకపోయినను, తల్లిదండ్రుల బంధువుల ఆదరణ, రాకపోకలు లేకపోయినను, వెలివేయబడినను, నిరాకరించబడినను (క్రైస్తవ కుటుంబాలలో కూడా) క్రీస్తు కొరకు మాదిరియై ఆనందకరమైన జీవితాన్ని గడుపుచున్నారు. అలాంటి కుటుంబాలను రాష్ట్ర పరిచర్యలో ఎంతో మందిని చూడవచ్చు.

## బైబిల్‌లో పేర్కొనబడిన వివాహాలు

యోసేపుకు దేవుడు ఇచ్చిన కలలున్నాయి కానీ తన జీవితానికి సంబంధించిన సొంత కలలు లేవు. కావున రాజు గారి ద్వారా వివాహం చేయబడి దేవునికి మహిమను తెచ్చాడు (ఆది 41). ఇస్సాకు, తండ్రి చూపిన వ్యక్తిని ఎరుగక పోయినను, చూడకపోయినను భాగస్వామిగా చేసుకొనుటకు ఏకాంతంగా దేవునితో గడిపి వివాహం చేసుకున్నాడు (ఆది 24:63-67). సమ్సోను తన గాఢమైన కోరిక, కలల వెంట వెళ్లి జీవితాన్ని అర్థాంతరంగా ముగించి ఒక చెడ్డ మాదిరిగా నిలిచాడు (న్యాయా 14, 16). ప్రభువు తల్లియైన మరియ తన వివాహ కలలను ప్రక్కన పెట్టి నిందను అవమానాన్ని భరించి దేవునికి మహిమను తెచ్చారు. అలాగే విశ్వాసులు ప్రతి ఆలోచనను, కలలను క్రీస్తుకు లోబరిస్తే దేవుడు మన ఆశని తీర్చి సంతృప్తిని ఇస్తాడు.

నీ కుటుంబాన్ని దేవుని చిత్తం (వాక్యం) ఆధారంగా కట్టుకుంటే నీ తరువాత తరాలకు మాదిరివై వారి కుటుంబాన్ని కట్టగలుగుతావు. వివాహానికి ఆధారం, సరిగ్గా అర్థం చేసుకొన్న దేవుని చిత్తమైయుండాలి కానీ తప్పుగా అర్థం చేసుకొన్న కలలు అంచనాలు/ ప్రాధాన్యతలు/ఇష్టాలు ఆధారం కాకూడదు. వివాహ భార్య "మేలు" అని బైబిల్ చెప్తుంది (సామె 18:22). భార్య ద్వారా వచ్చే కట్నం, కానుకలు, (లేక భర్త ద్వారా వచ్చే) ఆస్తులు దేవుడు ఇచ్చే మేలులతో సరిరావు. వివాహ జీవితంలో ప్రభు వలన పొందే సంతృప్తి, సమాధానం, నెమ్మది, ఆనందం, ఆత్మీయ ఆశీర్వాదమే గొప్ప మేలు.

## ప్రభు చిత్తం ఎలా తెలుసుకోవాలి?

అనుదిన వ్యక్తిగత ప్రార్థన, మౌనధ్యానం, కుటుంబ ప్రార్థన, ఆదివారపు ఆరాధన, బైబిల్ స్టడీస్, ప్రత్యేకమైన పరిస్థితులు, సూచనల ద్వారా ప్రభువు ఆయన చిత్తాన్ని తెలియచేస్తారు. స్త్రీ పురుషులిద్దరు కూడా దేవుని చిత్తాన్ని తెలుసుకొని వివాహం చేసుకోవాలి. ఒక్కరే తెలుసుకొంటే సరిపోదు. ప్రభువుపై ఆధారపడితే ఒకటి కంటే ఎక్కువ వాగ్దానాలు ఇస్తాడు.

## ముగింపు

దేవుడు సార్వభౌముడని నమ్మి ఆయన మార్గదర్శకంలో నిర్ణయం తీసుకుంటే నిబ్బరంగా, సంతోషంగా వివాహంలోనికి అడుగు పెడతారు (యిర్మీయా 10:23, సామె 16:33, 20:24). నీ వివాహ నిర్ణయం ప్రార్థనలో బాగా నాననివ్వాలి. దేవుడే నీ నిర్ణయానికి కేంద్రంగా ఉండాలి కానీ నీ కలలు, ఎక్స్పెక్టేషన్స్ కాదు (1 థెస్స 5:17, కొలొస్సి 4:2, ఫిలిప్పీ 4:6, మత్తయి 6:5-15) •

డా.కె.శామ్యూల్, కె.క్రాంతి రేఖ, వీరు కుటుంబంగా గుంటూరు ఇజియఫ్‌లో పాల్గొనుచున్నారు.

ఏప్రిల్ నెలలో సింగిల్ గ్రాడ్యుయేట్స్ కొరకు 'సరియైన ఎంపిక' అనే శీర్షికలో వివిధ ఆర్టికల్స్ ప్రచురించడానికి సహాయపడిన క్రిష్టియన్ హోం డిపార్ట్‌మెంట్ సెక్రెటరీ బ్రదర్ శ్రీనివాసరావు మరియు డిపార్ట్‌మెంట్ సభ్యులకు వివి ఎడిటోరియల్ బోర్డ్ కృతజ్ఞతలు తెలుపుచున్నది.



For Singles

# CAREER after MARRIAGE



- APPALALRAJ, SUJATHA

> "Many are the plans in the heart of man, but it is the purpose of the Lord that will stand
> - Prov 19:21 (ESV).

This is a very important topic as, nowadays, it's common in our society for both partners in the family work. Working men and women choosing their partners, surprisingly even demanding professions like IT, medical doctors etc, in their own field.

## There are some valuable reasons for this

### 1. Demands of life

The demands in the society have increased so much that a single salary may not be sufficient to run family comfortably.

> “ **One has to be matured and prepared enough to take up these responsibilities, otherwise they appear to be burdensome rather than privileges.**

---

### 2. Equally educated and employed

Nowadays, men and women are equally employable in our society because of being equally educated. Policies of the government and corporates to employ female employees equally with the male employees is creating more opportunities.

### After Marriage

When both working people get married, there could be friction regarding daily chores of life like cooking, getting vegetables, taking care of the family needs etc Relatively relaxed bachelor lives are now filled with responsibility of making home especially when in-laws and/or extended family at home. This can cause friction and strife.

One has to be matured and prepared enough to take up these responsibilities, otherwise they appear to be burdensome rather than privileges. The priorities are to be changed to accomodate time with family, which means slow down on your career, cut-short responsibilities elsewhere.

In the city context, life is becoming much more challenging with the demands at work place with corporate work style. Work from home during COVID-19 has made life much more demanding, unfortunately, because of fear of job loss due to the economy slow down.

### False Assumptions

1. **The family is built automatically**

   Once married, it is automatic to expect the relationship to build up. On the contrary, it’s actually under stress and is tested in the following years with many changes, like new family is introduced on either side, new demands in life and family etc.

2. **Our basic need is career and money**

   Without giving much thought, we subconsciously think that money is the solution to all our problems. We want to earn as much money as possible through high paying jobs which steal away most of our time and health.

3. **Acquiring the properties for troubled times**

   We don’t know how much is needed, so we collect all that we can, but Mt 6:19 the Lord exhorts us to lay up the treasures in Heaven not on earth

### Suggestions

1. 1 Tim 6:6 - “.. contentment is great gain”. As the saying goes, “the first half of life to earn money at the cost of health, second half of life to spend money to recover health”. There is a vile deception in the world is that there is a greed and love of money at the cost of time with self, family and God. The world is running after career and

money. believers unconsciously get into this trap of running after the mob without knowing why we are running. We also define our lives as the world demands and decides.

2. Define our needs. What are our needs in life. We need a career, money, health and time. Among all, time and health are the most important aspects in life. With meaningful time with each other, one can build the family, it's no more just marriage that's binding people, it's a conscious effort to build the relationship with each other, replacing it with a job, ministry etc would only invite trouble, for life long. What happens in your family, reflects your career, ministry etc. If it's a good and strong relationship, all other areas will be good automatically, or with less effort.
3. We need to decide wisely what is needed and most important. More so, as believers we need to please the Lord (Col 1:10) who died for us. We live for him as sojourners in this world with Eternal perspective. The world and desires try to enslave us to pursue the desires of pleasure in this world, we need to free ourselves from these things by our wise decisions regarding career.
4. It's nothing wrong to save for future expenses like children's education, buying a house, but when we know what is our NEED, we can easily prioritise, which should come from God's word and the Spirit.
5. Either of the partners willing to make sacrifices for being together. Make plans in such a way that one of the partners would be free from obligations to relocate or leave the job as family demands. It happens primarily to female partners, for child bearing and bringing up children.
6. We can not delegate our responsibilities to creche or servant maids to take care. With time we can clearly see the impact on our children and family. COVID-19 brought families together, praise God for that. But, generally one should be willing to make career choices to help family.

As a personal testimony, we both did leave or switch our jobs to relocate for family reasons. We could have the blessing of it in terms of building the family in godliness.

## Conclusion

- Time with the family is of prime importance, without which things will fall apart, sometimes, beyond repair.
- One has to ready to sacrifice or make changes to career for the family, if required.
- Know your needs and evaluate your priorities under the authority of God's word. •

---

**Appala Raju, is a Software professional,**
**Sujatha, working as Asst.professor in Niloufer hospital.**
**They involve as a family in Ameerpet EGF**



# Me 2 We

**- KODANDARAM AND BABY**

Everybody started laughing as the birthday girl grabbed the plastic knife from her Mom and tried to cut the cake by herself. She is not even two years. But, she wants to do everything on her own. After cake cutting, guests started giving her gifts. She liked one of the gifts so much that she started playing with it immediately. Then someone playfully said to her, "it's mine… I am taking it…". You can imagine the next scene...

### Gravity of "me"

"Mine", "Me" are few things with which we grow up, even from our childhood. The world around us promotes the "me" concept so much. World is encouraging us to look for "my" recognition, "my" happiness, going by "my" decisions and so on. Including Ads, Movies and Media, everything around us promotes the "me" attitude. The very first sin (by Satan) is rooted in this "me".

### Difference between "me" and "we"

In "me" attitude, I want everything for my benefit, my pleasure, my desire etc… In "we" attitude, I keep my interests and pleasures aside for the interests of "us".

### The first step towards "we"

Our God's very nature is "We" (Triune




“ ME attitude must die in each and every one of us, even before we get married.

God). Before I committed my life to Jesus, I lived “me” life. Later, I realized that, I cannot save myself and I need a savior. I asked Jesus to come into my heart and started a new relationship with him. While our sinfulness is rooted in ‘me’, our salvation is rooted in “we”.

**Why “we”**

Jesus said the most prominent thing is “love God and love neighbor” (Lk 10:27). This Agape love, demands self-less “we” life. Apostle Paul asked Christians to live for others repeatedly (Phi 2:4).

**Why “we” in marriage**

When God instituted marriage in Genesis, regarding wife and husband He said, “they shall become one flesh”. So between wife and husband there is no me and you rather only ‘we” as one. God asked Husbands to love their wives with Agape love, which is self-less sacrificial love. So, there is no provision for “me” attitude here. A husband should be willing to put his life for the sake of wife. Wife has to submit to husband. But not just that, Paul also wrote “And so train the young women to love their husbands and children...” Tit 2:4. So, within marriage husband has to strive for happiness and interest of both, instead of his own. Its vice versa for wife too.

**How to move from “me” to “we” in marriage**

This “me” attitude must die in each and every one of us, even before we get married. Sometimes, I hear following statements: “why are they not taking me into committee”, “why is my opinion not valued”, “why am I not being recognized”... these are symptoms of the “me” attitude. Opposites of “me” are humility, sacrifice and love. If we don’t kill this “me” attitude before entering marriage, it is going to be very difficult to get rid of it with spouse.

Secondly, there is a big difference between the way a man and a woman are made. They think differently. They act and react differently. Their priorities are different. In marriage, both wife and husband need to understand these differences carefully and need to change themselves for spouse. Often, the complaint is, she is not changing. But it should be the other way. How much have I changed and in what other areas, I need to change so that “me” is dead and “her” interests, “her” likes and “her” happiness is promoted. One husband complained as follows. Brother, she keeps the fan in full speed even in winter. I don’t like fan. Can’t she change herself even in this simple matter? But he didn’t

realize that, he should strive for her happiness. He should have changed himself to sleep when fan is on (a thick blanket may be helpful). I recommend all husbands and wives to make a list of "me" attitudes/desires in them periodically, and commit them to the Lord in prayer and strive towards "we" in those areas. Sometimes, a good position in ministry promotes "me" attitude. Because I am a committee member and everyone listens to me in the committee, even at home, everyone should listen to me. This idea is definitely a "me" attitude. We should come out of it.

Another major aspect of "me" to "we" is including spouse in every decision. I spoke to one EGF family recently. I learnt that wife does not know anything about the income and expenditure of the home. Husband runs it all. I was surprised. In "we" way of living, both husband and wife sit together and decide their budget in the beginning of month and both track income and expenditure. In some homes, wives don't tell anything about dresses, sarees and shopping to husbands. If they want to buy a fridge, if should be their collective decision. They should work like a two member committee.

Third area is ministry. Even in ministry, both husband and wife should work together and contribute. Another area is household domestic work. Both should share the work appropriately. In-laws is another important area. We shouldn't differentiate "my parents... – your parents...". For a wife or a husband, her/ his father and mother are same as father-in-law and mother-in-law. The way we respect, treat, talk should be exactly the same. Sometimes, the in-laws can be un-believers or not matured. They may treat their daughter-in-law not so well. Even then, our response should come from God's love. Sometimes, we might even face injustice in this matter. However, we should commit the matter to the Lord. Husband and Wife should sit-together and can look for a good scriptural solution to the injustice. In other words, if a wife is being mistreated by her Mother-in-law, husband shouldn't leave the problem as if, it is wife's problem. Rather husband and wife should sit together and try to find solutions.

Another aspect of "we" attitude is parenting. Both husband and wife should pray, discuss among themselves and continue to train the children in Godly ways. They should have same common standard of parenting. To improve in "we" attitude, regular family prayers are compulsory. Also, our "we" life should not be lived as a forced life, with suppression or pressure. It should be lived out of love. I should dellighfully find my happiness in the happiness of my spouse.

Finally, moving from "me" to "we" is a continuous journey. We should keep progressing in this day by day. When we look at the self-less sacrifice of Jesus, who emptied himself, gave everything for us, until the last drop of his blood, we can easily get rid of "me" life. It is not easy. However, it is not difficult either, because His resurrection power is working in us every day transforming us into His likeness. All glory to Him alone. Amen!!! •

**KodandaRam and Baby,** **are involving as a family in HCU zone.**

# ఇదిగో ఈ మనుష్యుడు

ఓ ధనిక యవ్వనుడు యూరప్‌లోని అన్ని దేశాల రాజధానులకు వెళ్తాడు. అది అతని చదువులో భాగం. వెస్ట్ జర్మనీలో డస్సెల్ డార్ఫ్ పట్టణంలో ఓ మ్యూజియం దర్శిస్తాడు. అక్కడ అన్ని కళలు, శిల్పాలు, చిత్ర విచిత్ర బొమ్మలు చూస్తూ ముందుకు వెళ్ళతాడు.

**అడుగు ముందుకు కదలలేదు**

అయితే ఓ చిత్రపటం అతని జీవితాన్ని మార్చి వేసింది. ఆ చిత్ర పటం ఇటలీకి చెందిన ప్రసిద్ధ కళాకారుడు డోమినిక్ ఫెటో వేసిన "ఇదిగో ఈ మనుష్యుడు" (యోహాను 19వ అధ్యాయం). అందులో ఏముంది అనుకుంటున్నారా? ఆ సంఘటన గొప్ప ప్రొటెస్టెంట్ ఉద్యమానికి నాంది అయ్యింది. డోమినిక్ ఫెటో యోహాను 19:5 ఆధారంగా వేసిన క్రీస్తు ప్రభువు చిత్రం. "అప్పుడు పిలాతు యేసును పట్టుకొని ఆయనను కొరడాలతో కొట్టించెను. సైనికులు ముండ్లతో కిరీటం అల్లి ఆయన తల మీద పెట్టి, ఊదా రంగు వస్త్రం ఆయనకు తొడిగించి ఆయన యొద్దకు వచ్చి – "యూదుల రాజా, నీకు శుభమని చెప్పి" ఆయనను అరచేతులతో కొట్టిరి. ఈ చిత్రానికి యోహాను 19:1–5 వాక్యాభాగం ఆధారం.




పిలాతు మరలా వెలుపలికి వచ్చి, "ఇదిగో ఈయన యందు ఏ దోషమును నాకు కనబడలేదని మీకు తెలియునట్లు ఈయనను మీ యొద్దకు వెలుపలికి తీసుకొని వచ్చుచున్నాను" అని వారితో అనెను. ఆ ముండ్ల కిరీటమును ఉదారంగు వస్త్రమును ధరించిన వాడై, యేసు వెలుపలికి రాగా, పిలాతు – **"ఇదిగో ఈ మనుష్యుడు"** అని వారితో చెప్పెను (యోహాను 19:1–5).

**దర్శించిన దేవుని మాటలు**

గాయాలు, ముండ్ల కిరీటం, నుదిటిపై రక్తధారలున్న ప్రభువు చిత్రమును ఆ యువకుడు చూసాడు. ఆ చిత్ర పటం పైన "నేను నీ కోసం ఇది చేసాను, మరి నీవు నా కోసం ఏం చేసావ్?" అనే మాటలు అతనిని ముందుకు కదలనియ్యలేదు. అతని కళ్ళలో నీళ్లు కారుతున్నాయి. దేవుని కోసం జీవించాలని తీర్మానించుకున్నాడు. అతని పేరే కౌంట్ జిన్ జెన్ డార్ఫ్. అతడు ఆరేళ్ల ప్రాయంలోనే ప్రభువును నమ్మాడు. మంచి సాంప్రదాయ క్రైస్తవ కుటుంబంలో పెరిగాడు. జర్మనీలో ఉన్నత ధనిక కుటుంబానికి చెందిన వాడు. అయితే 19 ఏళ్ల జిన్ జెన్ డార్ఫ్‌కు కలిగిన ఆ అనుభవం తన జీవితం సంపూర్ణంగా దేవుని సేవకు అంకితమవ్వడానికి బలమైన కారణం అయ్యింది. తాను మొట్ట మొదటిగా వెస్టిండీస్ దీవులకు ప్రొటెస్టెంట్ మిషనరీలను పంపాడు. గొప్ప మోరెవియన్ మిషనరీ ఉద్యమానికి నాంది పలికాడు. సిలువ ప్రేమ అతనిని కదిలించింది. అతని హృదయంలో ఒకే ఒక బలమైన కోరిక, "ప్రభువైన క్రీస్తును ప్రకటించడమే" అన్నాడు. ఆ గొప్ప ఆ ఆశయంతోనే తన ధనానంతటిని వెచ్చించాడు.

ప్రియ సహోదరి సహోదరుడా, ప్రభువు "నా కోసం ఏమి చేసావ్?" అని ప్రశ్నిస్తే నీ సమాధానం ఏమిటి? మన సమాధానం ఏమిటి? మనందరం జిన్ జెన్ డార్ఫ్ లాగా స్పందిస్తే ఎంత బాగుండు? అట్టి కృప, పరిశుద్ధాత్మ సహాయం మనకందరికీ ఉండును గాక!

**రాజేష్ దాసరి,** స్టేట్ సెక్రెటరీ (డిసిగ్నేట్), యు.ఇ.యస్.ఐ–టి.యస్, హైదరాబాద్



# నిర్మల్

– సి. రఘుపతి

■ విద్యార్థులు: 20000 ■ కళాశాలలు: 35 ■ ఇయు విద్యార్థులు: 5 బాలికలు ■ ఫ్యామిలీస్: 4 ■ సింగిల్ మెన్: 1

నిర్మల్ అనగానే మనకు గుర్తుకు వచ్చేవి కొయ్య బొమ్మలు. వీటికి ఇక్కడ ప్రత్యేక స్థానం ఉంది. ఈ బొమ్మలను అన్ని ప్రాంతాలలో తయారు చేయలేరు. వీటిని తయారు చేయడానికి ఉపయోగించే 'ప్రత్యేకమైన కలప' ఇక్కడ మాత్రమే దొరుకుతుంది. నిర్మల్ చూడడానికి మంచి మంచి ఇండ్లతో నిర్మితమై ఉంటుంది.





ఈ ప్రాంతంలోని బస్టాండ్ ఉదయం సాయంత్రం అనే తేడాలేకుండా నిరంతరం వచ్చే పోయే విద్యార్థులతో రద్దిగా ఉంటుంది. అధిక సంఖ్యలో ఉన్న ఈ ప్రాంతాన్ని విద్యార్థులను క్రీస్తు కొరకు గెలవాలని కొంతమంది యుఇయస్ఐ గ్రాడ్యుయేట్స్ నిర్ణయించుకున్నారు. ఫలితంగా 1990 సంవత్సరంలో ఇయు ప్రారంభం కావడానికి దేవుడు కృప చూపించాడు. బ్రదర్ పురుషోత్తం కుటుంబం, బ్రదర్ సునీల్ కుటుంబం (యు.ఇ.యస్.ఐ–టి.యస్ ప్రెసిడెంట్), బ్రదర్ స్టాన్లీ జోన్స్, బ్రదర్ అప్పారావు (రైల్వే), బ్రదర్ రవీందర్ నాథ్ ఈ ప్రాంతం కోసం వారి సమయాన్ని వెచ్చించారు. సిస్టర్ సలోమి డానియల్ కుటుంబం బైబిల్ స్టడీస్, గాస్పల్ ప్రోగ్రామ్స్ ఏర్పాటుచేసుకోవడానికి తమ గృహాన్ని తెరిచారు.

దేవుని కృపను బట్టి క్రమక్రమంగా నిర్మల్ ప్రాంతంలో పరిచర్య విస్తరించింది. తరువాత కొంత వ్యవధి ఏర్పడింది. మరలా చిన్నగా ఇయు పరిచర్య తిరిగి ప్రారంభమయ్యింది. ఈ క్రమంలో ఒకసారి ఇయు కమిటీ కూడా ఇక్కడ ఏర్పడింది. విద్యార్థులు వెళ్లి పోవడం వలన పరిచర్య తక్కువ అయింది. ప్రస్తుతం ఇక్కడ క్రమంగా ఇజియఫ్ కూడా జరుగుతుంది. బిబియస్, ఇబియస్‌లు కూడా జరుగుతున్నాయి. ఆన్‌లైన్ బైబిల్ స్టడీస్ కూడా జరుగుతున్నాయి. గాస్పల్ ప్రోగ్రామ్స్, ఫాలో అప్స్ కూడా జరిగాయి. ఇక్కడ నుండి ఇ–క్యాంపుకు విద్యార్థులు వెళ్ళిన 16 మంది విద్యార్థినిలకు ఆన్‌లైన్ బైబిల్ స్టడీస్ జరుగుతున్నాయి.

ఈ ప్రాంతం కొరకు ప్రార్థించండి. ఈ ప్రాంతం అదిలాబాద్ జిల్లాలో ఫోకస్ ఏరియా గా ఉన్నది. ఇక్కడి ఇజియఫ్ ఫ్యామిలీస్, ఇయు కొరకు ప్రార్థించండి ●

**ఇజియఫ్**

1. సిస్టర్ సలోమి కుటుంబం
2. బ్రదర్ జీవరత్నం కుటుంబం (వర్కింగ్ కమిటీ మెంబర్)
3. బ్రదర్ రమేష్ కుటుంబం
4. బ్రదర్ సతీష్ కుటుంబం
5. బ్రదర్ నెహెమ్యా, సింగిల్ గ్రాడ్యుయేట్

**సి. రఘుపతి**, స్టాఫ్ కోఆర్డినేటర్, ఆదిలాబాద్



# పునరుత్థానం

**– రాజేష్ దాసరి**

పునరుత్థానం గురించి నాలుగు అత్యున్నత విషయాలు తప్పని సరిగా గుర్తుంచుకోవాలి.

**1. ప్రవచనాల నెరవేర్పు**

'పునరుత్థానం' అనేది మనిషికి ఎప్పుడు అసాధ్యం గానే తోచేది. అయితే పాత నిబంధనలోని పరిశుద్ధులు మాత్రం నిరీక్షించారు.

యోబు 19:25, "అయితే నా విమోచకుడు సజీవుడనియు, తరువాత ఆయన భూమిమీద నిలుచుననియు నేనెరుగుదును". దేవుని ఆత్మతో నింపబడిన యోబు ప్రభువైన క్రీస్తు పునరుత్థానం గూర్చి చెప్పగలిగెను ఒక నిరీక్షణ ఆత్మ దేవుని సహాయంతో కలిగింది.

దానియేలు ప్రవక్త కూడా ముందే మానవులందరూ తిరిగి లేస్తారని అటుతరువాత తీర్పు ఎదుర్కొంటారని చెప్పెను. "మరియు సమాధులలో నిద్రించు అనేకులు మేలుకొనెదరు; కొందరు నిత్యజీవము అనుభ వించుటకును, కొందరు నిందపాలగుటకును నిత్యముగా హేయులగుటకును మేలుకొందురు?" (దాని 12:2).

**2. యేసుప్రభులో నెరవేర్పు**

యేసుప్రభు మెస్సయ్య అని చెప్పడానికి అత్యంత ప్రాముఖ్యమైన గుర్తు పునరుత్థానం ( అపొ.కార్య 2:32–36, రోమా 1:3–4, 1 కొరింథీ 15:12, హోషేయ 6:2).

**3. ఆయన మరణంపై అధికారం కలిగిన వాడు**

మరణించిన వారిని ఆయన సజీవులుగా చేశారు. ఆయన బతికించిన వారిలో యాయిరు కుమార్తె, విధవరాలి కుమారుడు మరియు లాజరు ఉన్నారు. ఆయనకు మరణంపై అధికారం ఉన్నదనుటకు ఒక బలమైన ఋజువు. మరణించిన వారిని బ్రతికించడమంటే తాను మరణించినా తిరిగి లేవగలనని అర్థమవుతుంది.

ఎవడును నా ప్రాణము తీసికొనడు; నా అంతట నేనే దాని పెట్టుచున్నాను; దాని పెట్టుటకు నాకు అధికారము కలదు, దాని తిరిగి తీసికొనుటకును నాకు అధికారము కలదు; నా తండ్రివలన ఈ ఆజ్ఞ పొందితినని (యోహాను 10:18). అంతేకాక ఆయన అనేక మార్లు తన ప్రాణమును అనేకులకు క్రయధనముగా అర్పించి మూడవ దినమున లేచుట అగత్యమని చెప్పెను.

మార్కు 8:31/9:31/లూకా 9 22, మత్తయి 16: 21) అంతేగాక, హోషేయ 6:2 ప్రవచన నెరవేర్పు. "రెండు దినములైన తరువాత ఆయన మనలను బ్రతికించును. మనము ఆయన సముఖమందు బ్రతుకున్నట్లు మూడవ దినమున ఆయన మనలను స్థిరపరచును."

**4. పునరుత్థాన రుజువులు**

1 కొరింథీ 15:1లో మనం చూసినట్లయితే, ఆయన పేతురుకు, 12 మంది శిష్యులకు తర్వాత పౌలు కనబడిన సాక్ష్యాన్ని చూస్తాం.

క్రీస్తు ప్రభువును బట్టి మొదట ఆదాము ద్వారా వచ్చిన మరణం నుండి క్రీస్తు ప్రభువు ద్వారా (కడపటి ఆదాము) ద్వారా మనం బ్రతికించబడ్డాం అనే విషయం లేఖనాలలో తేటతెల్లంగా లిఖించబడ్డాయి (1 కొరింథీ 15: 20–23).

**ముగింపు**

పునరుత్థానం ద్వారా నేర్చుకోవాల్సిన అతి ప్రాముఖ్యమైన రెండు విషయాలు

**1. పునరుత్థానమైన ప్రభువైన యేసుక్రీస్తు**

ఆయన మనకు జీవమునిచ్చు, మరణం నుండి లేపగల అత్యంత శక్తిమంతుడైనవాడని తెలుపబడుచున్నది.

**2. పునరుత్థాన మందు నమ్మిక ఉంచడం**

అంటే ఈ జీవితం కేవలం పరీక్ష వంటిదని తర్వాత మరణం, తీర్పు, పునరుత్థానం ఉంటుందని అర్థం. ఆ పునరుత్థాన ప్రభువును కలిగిన మనం ఆయన కొరకు అనేక విద్యార్థుల రక్షణ కొరకు ఆయనిచ్చే శక్తిచే జీవింతుము గాక! •

**రాజేష్ దాసరి,** స్టేట్ సెక్రెటరీ (డిసిగ్నేట్), యు.ఇ.యస్.ఐ–టి.యస్, హైదరాబాద్



– ఉషా శ్రీనివాస్

# అక్సా

**కొ**న్ని లక్షల మంది ప్రజలలో, కొంతమంది సేవకులలో, 85వ సం॥లోను అదే రోషంతో దేవుని కోసం జీవించిన యూదా గోత్రికుడును కెనేజీయుడగు యెఫున్నె కుమారుడైన కాలేబు గురించి దేవుడు గొప్ప సాక్ష్యం పలికాడు. "నా సేవకుడైన కాలేబు మంచి మనస్సు కలిగి పూర్ణ మనస్సుతో నన్ను అనుసరించిన హేతువు చేత అతడు పోయిన (కనాను) దేశములో అతని ప్రవేశ పెట్టెదను" సంఖ్యా (14:24). అంత గొప్ప వ్యక్తికి ఏకైక కుమార్తె అక్సా, కుమారులు ఇద్దరు ఈరూ, ఏలానయము. అక్సా అనగా ఆభరణం అని అర్థం.

## అక్సా ఆదర్శ వివాహం

ఈ రోజుల్లో దేవుని యెడల విశ్వాసం గల చాలామంది యవ్వన కుమార్తెలు/కుమారులు **తమ వివాహాల్లో దేవుని చిత్తాన్ని చేస్తామని చెబుతూనే తమ సొంత ఇష్టం నెరవేరాలని కోరుకుంటున్నారు.** కానీ అక్సా ఈ విషయంలో మనందరికీ ఎంతో ఆదర్శంగా నిలిచింది.

యెహోవా యెహోషువాకు ఇచ్చిన ఆజ్ఞ చొప్పున యూదా వంశస్థుల మధ్యను యెఫున్నె కుమారుడైన కాలేబునకు ఒక వంతును, అనగా అనాకీయుల వంశకర్తయైన అర్బా యొక్క పట్టణమును ఇచ్చెను, అదే హెబ్రోను. అక్కడనుండి అతడు దెబీరు నివాసుల మీదకి పోయెను. అంతకుముందు దెబీరు పేరు కిర్యత్సేఫెరు. కాలేబు కిర్యత్సేఫెరును పట్టుకొని దానిని కొలపెట్టిన వానికి తన కుమార్తెయైన అక్సాను ఇచ్చి పెండ్లి చేసెదనని చెప్పగా "కాలేబు సహోదరుడును కనజు కుమారుడైన ఒత్నీయేలు దాన్ని పట్టుకొనెను గనుక కాలేబు తన కుమార్తె అక్సాను అతనికిచ్చి పెండ్లి చేసెను (యెహోషువ 15: 13-17).

అక్సా కూడా అందరి యవ్వనస్తులు లాగానే తనకు కాబోయే భర్త గురించి ఎన్నో ఆశలు, ఎన్నో ఆశయాలు ఉన్నాయి కానీ వాటన్నిటికన్నా దేవుని ప్రణాళికలు ఇంకా గొప్పగా ఉంటాయని తన తండ్రి దగ్గర దేవుని యెడల విశ్వాసాన్ని, భయభక్తులను నేర్చుకుంటూ తండ్రికి తగ్గ కుమార్తెగా ఆదర్శ వివాహమును చేసుకుని తన తండ్రి ఆశను నెరవేర్చింది.

## అక్సా దీవెన పొందుకొనుట

అక్సా తన పెనిమిటి యింటికి వచ్చినప్పుడు తన తండ్రిని ఒక పొలం అడుగుమని అతనిని ప్రేరేపించెను. ఆమె గాడిదను దిగగా కాలేబు ఆమెను చూచి-నీకేమి కావలెనని ఆమె నడిగెను. అందుకామె-నాకు దీవెన దయచేయుము; నీవు నాకు దక్షిణభూమి యిచ్చియున్నావు గనుక నీటి మడుగులను నాకు దయచేయుమనగా అతడు ఆమెకు మెరక మడుగులను పల్లపు మడుగులను ఇచ్చెను. (యెహోషువ 15:18-19).

అక్సా తన తండ్రి ఇష్టానుసారంగా వివాహం చేసుకుంది గనుక తన తండ్రి దగ్గరికి వెళ్లి ధైర్యంగా ఒక వరమడిగింది. కాలేబు దయతో తన కుమార్తె అడిగిన దానిని ఇచ్చాడు. అక్సా కూడ సంతోషంతో స్వీకరించింది.

**"అక్సా వలే మనం కూడా పరమ తండ్రియైన దేవుని ఇష్టానుసారంగా అన్ని విషయాల్లో నిర్ణయాలు చేసి ఆయన దగ్గర ధైర్యంగా ఆశీర్వాదాలు పొందుకోవాలి."**

## నేర్చుకోవాల్సిన పాఠాలు

1, యోగ్యమైన కుమార్తెగా తన తండ్రి అడుగుజాడల్లో నడచుకుంది. మనం కూడా యోగ్యమైన కుమార్తెలంగా/కుమారులంగా పరమ తండ్రి అడుగుజాడల్లో నడచుకోవాలి.
2. విధేయత కలిగిన పిల్లల వలె మన ఇష్టాలను నెరవేర్చుకోవాలని జీవించక ఎంతో దీనంగా పరమ తండ్రి ఇష్టానుసారంగా జీవించి అనేకులను రక్షణ లోనికి నడిపిద్దాం.
3. సహవాసంలోనే ఉంటూ ఎన్నో సంవత్సరాలుగా విశ్వాసులుగా ఉంటూ కూడా వివాహ విషయంలో అందం, హోదా, కులం, ఉద్యోగం అంటూ... ఎన్నో రిజర్వేషన్లు పెట్టుకుంటూ దేవుని చిత్తం చేయకుండా స్వీయ చిత్తం నెరవేర్చాలని ఆశించే ప్రతి యవ్వనస్తులురాలికీ/యవ్వనస్తునికి "అక్సా" ఒక గొప్ప మాదిరి. ఈ యువతరం తప్పక అనుసరించాలి.

"మీకు తండ్రినై యుందును మీరు నాకు కుమారులును, కుమార్తెలునై యుందురని సర్వశక్తిగల ప్రభువు చెప్పుచున్నాడు" (2 కొరింథీ 6:18).

అక్సా వలె మనం మన శారీరక తల్లిదండ్రులకు మంచి కుమార్తెగా/కుమారుడిగా ఉన్నామా? అంతకంటే ఎక్కువగా దేవునికి మంచి కుమార్తెగా/కుమారుడిగా ఉన్నామా? ఆయనకు మన ఎడల ఉన్న అంచనాలకు తగ్గట్టుగా మనం జీవిస్తున్నామా లేదా అని మనం ఎల్లప్పుడు స్వపరీక్ష చేసుకుంటూ జీవిద్దాం. ●

**ఉషా** శ్రీనివాస్, స్టాఫ్, నల్గొండ

UESI-TS

## SBI BRANCH & IFSC CHANGE

State Bank of India

| | |
|---|---|
| Name | :UESI-TS |
| Bank | :State Bank of India |
| A/C No | :35233350086 |
| Branch | :Bowrampet |
| IFSC code | :SBIN0020437 |

Kindly inform the office after depositing amount to Ph. 7386598974

**గమనిక:** కాంట్రిబ్యూషన్స్ పంపించేవారు బ్రాంచ్ పేరు, ఐఎఫ్ఎస్ కోడ్‌లో మార్పును గమనించగలరు.

## Neighbor's cell UESI-TS

*Christians learning about and praying for the Muslim world*

### April 13 - May 12, 2021

### What does Neighbors cell do during this month?

1. We provide a daily prayer bulletin from 30 days guide and share concerns of student ministry among Neighbors.
2. We will visit EU/EGFs, Churches upon request and explain Neighbor's cell objectives, methods in reaching out to Muslim friends, products and training we offer, etc..,
3. We will invite a bunch of Christian workers on one day in this Ramadaan season where we listen to their stories of God's amazing works among the Neighbor's ministry.

If interested to participate in this noble task, please text/whatsapp your contact to Neighbor's cell team :
Sandeep, Staff: 9052050030
Eswar, Secretary: 8688580599
Note: All activities will be done online

Organized by Neighbors cell, Specialized ministries wing, UESI - TS



It is possible to move men, through God, by prayer alone
– Hudson Taylor

# ఏప్రిల్ 2021 ప్రార్థనాంశాలు

**సెంట్రల్ తెలంగాణ**

రీజినల్ కో–ఆర్డినేటర్: సహో. బి. దేవరాజ్
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: హైదరాబాద్ – సహో. వై సత్యవేలు
రంగారెడ్డి – సహో. సి. శ్రీకాంత్
స్టాఫ్:
హైదరాబాద్– సహో.కె.గాబ్రియేల్ & సహోదరి నీతూ మస్సీ
రంగారెడ్డి–సహో.ఎ.అప్పారావ్ & సహోదరి సుజానా వెస్టన్
కూకట్‌పల్లి – సహో.జి.సందీప్ & సహోదరి సుమ సింధూరి
స్టాఫ్ ఆన్ ప్రొబేషన్: హైదరాబాద్ – సహో. రాజ్ కుమార్

**శంకరపల్లి:** బ్రదర్ ప్రశాంత్ కుమార్ సోదరి వివాహం నిమిత్తం ప్రార్థించండి.

**బానూరు:** శ్రీకర్ మరియు సన్నీల రక్షణ కొరకు, బ్రదర్స్ శ్రీకాంత్, శ్రీనివాస్ వివాహాలు, కుటుంబ రక్షణ కొరకు ప్రార్థించండి.

**సనత్ నగర్:** బ్రదర్ సురేష్‌కు వచ్చిన ప్రభుత్వ ఉద్యోగం, పూర్తికాల పరిచర్యకు వెళ్లాలని బ్రదర్ సాల్మన్ తీసుకున్న నిర్ణయాన్ని బట్టి స్తుతించండి.

అవివాహిత గ్రాడ్యుయేట్స్, నూతన కమిటీ నిమిత్తం ప్రార్థించండి.

**సైనిక్ పురి:** క్రమంగా జరుగుచున్న ఇజియఫ్, బ్రదర్ వీరేష్ వివాహం, బ్రదర్ ఆనంద్ కుటుంబం కోవిడ్ నుండి కోలుకోవడాన్ని బట్టి స్తుతించండి.

యంపిసిలు, పరీక్షల తర్వాత క్రమంగా ఇయు జరుగునట్లు, బ్రదర్ అరుణ్ ఆరోగ్యం, బ్రదర్ సతీష్ అల్లుడు దర్శిత్ (8 సంగరాలు) బోన్ మారోకు సియంసి వెల్లూరులో చికిత్స, అందుకు అవసరమైన 25–30 లక్షల ఖర్చు కొరకు, సింగిల్ గ్రాడ్యుయేట్స్ ఉద్యోగం, వివాహం, విద్యార్థుల పరీక్షల నిమిత్తం ప్రార్థించండి.

**జీడిమెట్ల:** మైసమ్మగూడ, బహదూర్ పల్లిలో నూతనంగా ప్రారంభించిన బైబిల్ స్టడీస్‌ను బట్టి స్తుతించండి.

అర్థవంతమైన బైబిల్ స్టడీస్, యంపిసిలు క్రమంగా జరుగునట్లు, విద్యార్థుల పరీక్షల నిమిత్తం ప్రార్థించండి.

**కూకట్ పల్లి:** క్యాంపస్ సెలక్షన్స్‌లో ఎంపికైన బ్రదర్ వివేక్, సిస్టర్ బ్యూలా కొరకు, చండీఘర్‌లోని రూప్ నగర్‌లో ఉద్యోగం వచ్చిన బ్రదర్ జాకబ్ కొరకు, అర్థవంతంగా జరుగుచున్న ఇజియఫ్ బైబిల్ స్టడీస్‌ను బట్టి స్తుతించండి.

విద్యార్థులు ఆత్మీయంగా ఎదుగునట్లు, బైబిల్ స్టడీస్‌కు క్రమంగా హాజరవునట్లు, ఇతర విశ్వాసాల నుండి వచ్చిన విద్యార్థుల కొరకు, ఎడమ చేతి వ్రేలికి గాయమైన ప్రేమ్ డానియల్ కొరకు, అవివాహిత గ్రాడ్యుయేట్స్ నిమిత్తం ప్రార్థించండి.

**హైటెక్ సిటీ:** గ్రాడ్యుయేట్స్ అందరూ పరిచర్యలో చురుకుగా పాల్గొనునట్లు, అన్‌రీచ్డ్ కళాశాలలు నిఫ్ట్, వెంకటేశ్వర, కార్పొరేట్ కళాశాల కొరకు, అవివాహిత గ్రాడ్యుయేట్స్ (సిస్టర్ షారోన్ స్వప్న, సిస్టర్ శాంతి, బ్రదర్ శ్రీకాంత్), నూతన ఉద్యోగం కొరకు ప్రయత్నిస్తున్న బ్రదర్ శ్రీకాంత్, బ్రదర్ శాంసన్, బ్రదర్ నాగయ్య నిమిత్తం ప్రార్థించండి.

**బిహెచ్ఇయల్:** ఆన్‌లైన్‌లో జరుగుచున్న బైబిల్ స్టడీస్ క్రమంగా జరుగునట్లు, విద్యార్థుల ఫాలో అప్, ప్రేయర్ వాక్స్ తిరిగి ప్రారంభించుటకు, ఔట్ గోయింగ్ విద్యార్థుల భవిష్యత్తు, సెటిల్మెంట్ నిమిత్తం ప్రార్థించండి.

**వికారాబాద్:** మినీ డిటి క్యాంపు చక్కగా జరగడాన్ని బట్టి, ఇజియఫ్ ప్రారంభించుటను బట్టి సుత్తించండి.

ఈ నెలలో జరగనున్న ఎల్.టి క్యాంప్, ఔట్ రీచ్ సెంటర్ పరిగి, మర్పల్లి, మోమిన్ పేట్, బంట్వారం ప్రాంతాలలో ప్రేయర్ వాక్స్ జరుగునట్లు మరియు విద్యార్థుల పరిచయాల నిమిత్తం ప్రార్థించండి.

**బోయినపల్లి:** బ్రదర్ దివాకర్‌రెడ్డి తల్లి గారు 98వ జన్మదినం జరుపుకున్నందుకు, జశ్విన్ (బ్రదర్ దినకర్ మరియు సిస్టర్ పార్వతిల కుమారుడు) ఆరోగ్యమును బట్టి స్తుతించండి.

**కొంపల్లి:** బ్రదర్ జోయల్ తల్లి గారు క్షేమంగా ఇండియాకు వచ్చినందుకు, బ్రదర్ డేవిడ్ సురేష్ తల్లిదండ్రులకు దేవుడు అనుగ్రహించిన స్వస్థతను బట్టి స్తుతించండి.

తాత గారిని కోల్పోయిన బ్రదర్ ఆది కుటుంబ ఆదరణ, కోవిడ్ టెస్ట్ పాజిటివ్ వచ్చిన బ్రదర్ అనిల్, సిస్టర్ జోత్స్నా స్టెల్లాల స్వస్థత కొరకు, సిస్టర్ విజయ ట్రాన్స్‌ఫర్, స్టీఫెన్ శాట్ పరీక్ష, బ్రదర్ డేవిడ్ సురేష్ గృహ నిర్మాణం కొరకు అనంతపూర్‌లో అనుమతి లభించునట్లు, బ్రదర్ క్రిష్ణయ్య ఆరోగ్యం నిమిత్తం ప్రార్థించండి.

**నాచారం:** బ్రదర్ ఆంథోని, సిస్టర్ చైతన్యకు దేవుడు అనుగ్రహించిన కుమారుని బట్టి స్తుతించండి.

విద్యార్థుల పరీక్షలు, బాలికల పరిచర్య, సింగిల్ గ్రాడ్యుయేట్స్ సెటిల్మెంట్ మరియు వివాహం, నూతన సింగల్ గ్రాడ్యుయేట్స్ కొరకు ప్రార్థించండి.

**సన్ సిటీ:** సిస్టర్ దీప్తి ఎంబీఏ పూర్తి చేసినందుకు, 60 శాతం ఫైనాన్స్ క్లియర్ అయినందుకు స్తుతించండి.

దీప్తి జార్ఖండ్‌కు టెంట్ మేకర్‌గా వెళ్లునట్లు, ఆత్మీయ ఎదుగుదల, కుటుంబంలో తల్లిదండ్రుల ఆరోగ్యం, బ్రదర్ శ్యామ్ దేవునిలో మళ్ళీ కొనసాగునట్లు, ఇంటి ఋణం యొక్క మిగిలిన 40 శాతం ఫైనాన్స్ నిమిత్తం ప్రార్థించండి.

**హెచ్‌సియు:** ప్రేయర్ లెటర్ మూడవ ఇష్యూ, వ్యక్తిగత సౌవార్తీకరణ వర్క్ షాప్‌ను బట్టి స్తుతించండి.

నూతన విద్యార్థుల పరిచయాలు, క్రొత్త తరం విద్యార్థి నాయకులను తయారు చేయుటకు, మార్చిలో జరగనున్న మిషన్స్ రిట్రీట్, ఏప్రిల్‌లో జరుగు ఇ-క్యాంపు కొరకు ప్రార్థించండి.

**అగ్రికల్చరల్ యూనివర్సిటీ:** బ్రదర్ రాయ్ ఎడమ మోకాలి నొప్పి, సిస్టర్ ఆశ భుజం నొప్పి, సిస్టర్ దీపా కోర్ట్ సమస్య, బ్రదర్ కళాధర్ ట్రాన్స్‌ఫర్, సిస్టర్ రోహిణి ఆరోగ్యం, బైబిల్ స్టడీస్ క్రమంగా జరుగునట్లు, ఔట్ గోయింగ్ విద్యార్థుల నిమిత్తం ప్రార్థించండి.

**ఘటకేసర్:** టీఎస్‌డబ్ల్యుఆర్ఇఐఎస్ (TSWREIS) లో పరిచయాలను బట్టి స్తుతించండి.

నాలుగు ప్రదేశాలలో జరుగుతున్న ఇబియస్, బిబియస్‌లు క్రమంగా కొనసాగునట్లు, విద్యార్థుల పరీక్షలు, వ్యక్తిగత సౌవార్తీకరణలో అందరూ పాల్గొనునట్లు, బ్రదర్ మణికుమార్ తల్లి ఆరోగ్యం, బ్రదర్ స్వామి లత దంపతులకు దేవుడు బిడ్డలను అనుగ్రహించునట్లు ప్రార్థించండి.

**ఐడిపిఎల్:** అనారోగ్యంతో బాధపడిన వారికి లభించిన స్వస్థతను బట్టి, భౌతిక సమావేశాలను బట్టి స్తుతించండి.

సింగిల్ గ్రాడ్యుయేట్స్ వివాహాలు, బాలికల పరిచర్య, సిస్టర్ సౌజన్య ఆరోగ్యం, బేబీ ఎదుగుదల, విద్యార్థుల పరీక్షలు, రంగారెడ్డినగర్‌లోని బైబిల్ స్టడీస్ తిరిగి ప్రారంభించుటకు, రానున్న ప్రోగ్రామ్స్ కొరుకు ప్రార్థించండి.

**మోతీ నగర్:** బ్రదర్ నగేష్ ప్రయాణం, పిల్లల చదువు, సూరత్‌లోని నూతన ఉద్యోగ బాధ్యతలు, కుటుంబ ఆరోగ్యం నిమిత్తం ప్రార్థించండి.

**రామంతపూర్:** జరిగిన విద్యార్థుల పరీక్షలు, సిస్టర్ మాధవి నాగరాజుకు లభించిన స్వస్థతను బట్టి స్తుతించండి.

సెమిస్టర్ పరీక్ష ఫలితాలు, క్రమంగా బాలుర బిబియస్ జరుగునట్లు, నూతన విద్యార్థుల పరిచయాలు, అన్ని కుటుంబాలు మరియు వారి బిడ్డల కొరకు, సింగిల్ గ్రాడ్యుయేట్స్ కొరకు ప్రార్థించండి.

**ఉప్పల్:** సిస్టర్ దివ్య జ్యోతికి ఎం.ఫార్మాలో సీటు, లభించిన విద్యా ఋణమును బట్టి స్తుతించండి.

యూనివర్సిటీ ఇంటర్వ్యూ, వీసా ప్రక్రియ కొరకై ప్రార్థించండి.

**సికింద్రాబాద్:** బ్రదర్ శ్రీనివాస్‌కు దేవుడు అనుగ్రహించిన కుమార్తెను బట్టి, మార్చి 16న జరిగిన బాలుర గాస్పెల్ ఈవినింగ్‌ను బట్టి స్తుతించండి.

అప్ కమింగ్ ఫాలో అప్ ప్రోగ్రాం, జీఐఒఇ (GIOE) విద్యార్థుల ఫలితాలు, నూతన విద్యార్థుల నిమిత్తం, సిస్టర్ శిరీష ఆరోగ్యం, పెద్ద తమ్ముడు రాజు కుటుంబంలో సమాధానం కొరకు, చిన్న తమ్ముడు రవి, తల్లిదండ్రుల రక్షణ నిమిత్తం ప్రార్థించండి.

**ఖైరతాబాద్:** బ్రదర్ ప్రణయ్ కుమార్ తండ్రిగారి ఆరోగ్యం నిలకడగా ఉండుటను బట్టి స్తుతించండి.

బ్రదర్ ప్రణయ్ కుమార్ కుటుంబ రక్షణ, తండ్రి గారి ఆరోగ్యం, చేయవలసిన చికిత్స, ఉద్యోగం కొరకు ప్రార్థించండి.

**తెలంగాణ**

**రీజినల్ కో-ఆర్డినేటర్:** సహో. కె. శ్రీనివాస్
**డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్:**
ఆదిలాబాద్ - సహో.లూథర్ కింగ్
కరీంనగర్ - సహో.డి.రాము
**స్టాఫ్:**
కరీంనగర్ - సహో.ఎన్.మోహన్ & సహోదరి స్నేహ లత
**స్టాఫ్ కో-ఆర్డనేటర్ :** ఆదిలాబాద్ - సహో. సి.రఘుపతి

**జె.ఎన్.టీ.యూ, మంథని:** విద్యార్థుల పరీక్ష ఫలితాలు, పరిచర్యలో చురుకుగా పాల్గొంటున్న కమిటీ మెంబర్స్, బ్రదర్ అరవింద స్వామి సోదరికి స్వస్థత, బ్రదర్ శివకు వచ్చిన ఉద్యోగమును బట్టి స్తుతించండి.

రానున్న ఇయు విద్యార్థుల (టెక్నికల్ స్టూడెంట్స్) కొరకు, పోటీ పరీక్షలు రాస్తున్న విద్యార్థులు, బ్రదర్ అరవింద స్వామి ఆరోగ్యం, బ్రదర్ శివ సోదరుని ఆరోగ్యం, వారి గృహ నిర్మాణం, సిస్టర్ శోభ ఆరోగ్యం నిమిత్తం ప్రార్థించండి.

**జె.ఎన్.టీ.యూ, కొండగట్టు:** దేవుని కాపుదల మరియు నడిపింపును బట్టి స్తుతించండి.

ఇ-క్యాంపుకు హాజరగు విద్యార్థులు, పరీక్షల కొరకు, పాస్టర్ అబ్రాహాం గారి ఆరోగ్యం, పరిచర్య నిమిత్తం ప్రార్థించండి.

**సిరిసిల్ల:** జరుగుతున్న ఇయు, ఇజియఫ్‌లను బట్టి స్తుతించండి.

విద్యార్థులు చదువులలో ప్రతిభను కనపరచునట్లు,

ఇజియఫ్ సభ్యులు పరిచర్యకు, కుటుంబానికి, ఉద్యోగానికి తగిన సమయం ఇచ్చునట్లు, జరగనున్న జిల్లా ప్రార్థన సదస్సు నిమిత్తం ప్రార్థించండి.

**కాటారం:** జరుగుతున్న ప్రాతఃకాల ప్రార్థనలు, బిబియస్, ఇబియస్, మైక్రో ప్రేయర్ సెల్స్‌ను బట్టి స్తుతించండి.

విద్యార్థుల పరీక్షలు, ఆరోగ్యం, గ్రాడ్యుయేట్లు పరిచర్యకు కుటుంబానికి తగిన సమయం ఇచ్చునట్లు, సిస్టర్ జ్యోతి, సిస్టర్ సహనల వివాహం, సింగల్ గ్రాడ్యుయేట్స్ భవిష్యత్ నిమిత్తం ప్రార్థించండి.

**హుజురాబాద్, జమ్మికుంట:** క్రమంగా, అర్థవంతంగా పరిచర్య జరుగులాగున, సిస్టర్ జ్యోతి ట్రాన్స్‌ఫర్, ఇజియఫ్ కుటుంబాలకు దేవుని కాపుదల, బ్రదర్స్ అభిలాష్, తిమోతి, మహేష్, అఖిల్‌లకు ఉద్యోగం, డి.వినయ్ కుమార్ ప్లస్ టు పరీక్షలు మరియు జేఈఈకు సిద్ధపాటు, బ్రదర్స్ శ్రీకాంత్ మరియు అభిషేకల చదువు, సిస్టర్ మేరీ వివాహం కొరకు ప్రార్థించండి.

**కరీంనగర్:** బ్రదర్ రమేష్ కుటుంబం, సిస్టర్ షెరీనా రూత్ విదేశాలలో చదువు, బ్రదర్ మైఖేల్ ఆరోగ్యం, సిస్టర్ సంధ్య సుఖ ప్రసవం, సిస్టర్ ఉమరాణి కుటుంబం కొరకు, బ్రదర్ ప్రవీణ్ దంపతులకు దేవుడు బిడ్డలను అనుగ్రహించునట్లు ప్రార్థించండి.

**జగిత్యాల:** ఇజియఫ్ కమిటీ ఏర్పాటు అయినందుకు, ఇజియఫ్, బిబియస్‌లు, క్రమంగా జరుగునట్లు ప్రార్థించండి.

**మెట్‌పల్లి:** ఇజియఫ్ క్రమంగా, అర్థవంతంగా జరుగునట్లు, బిబియస్ తిరిగి ప్రారంభించునట్లు, అవివాహిత, నిరుద్యోగ గ్రాడ్యుయేట్స్, బ్రదర్ వినయ్ కుమార్ ఆరోగ్యం, బ్రదర్ ప్రవీణ్ ఆరోగ్యం, బ్రదర్ వివేక్ సివిల్స్‌కు సిద్ధపాటు, స్థానిక విద్యార్థుల పరిచయాల కొరకు ప్రార్థించండి.

**గోదావరిఖని:** జరగనున్న ఇ-క్యాంపు, నూతన విద్యార్థుల కొరకు, విద్యార్థుల కమిటీ ఏర్పడునట్లు, ఏప్రిల్ 14న జరుగు ప్రార్థనా సమావేశం, బ్రదర్స్ కిరణ్, ప్రదీప్‌లకు ఉద్యోగం, బ్రదర్ ప్రసాద్ ట్రాన్స్‌ఫర్, గ్రాడ్యుయేట్స్ పిల్లల భవిష్యత్తు, వివాహం, సిస్టర్ ప్రవల్లిక ఆరోగ్యం, బ్రదర్ ఆనంద్ కోర్ట్ సమస్య తర్వగా ముగియునట్లు, దర్శనం కలిగి అందరూ పరిచర్యలో చురుకుగా పాల్గొనునట్లు ప్రార్థించండి.

**సౌత్ తెలంగాణ**

రీజినల్ కో-ఆర్డినేటర్: సహో. వెంకన్న
డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్: నల్గొండ - సహో. సి.హెచ్. రాబర్ట్
మహబూబ్‌నగర్ - సహో. వెంకటస్వామి
స్టాఫ్:
నల్గొండ - సహో.యన్.శ్రీనివాస్ & సహోదరి ఉష
స్టాఫ్ కో-ఆర్డినేటర్: సూర్యపేట - సహో.సుధాకర్
గ్రాడ్యుయేట్ హెల్పర్: సహో. జి. దేవేందర్, గద్వాల్

**మిర్యాలగూడ:** క్రమంగా జరుగుతున్న బాలుర, బాలికల బైబిల్ స్టడీస్‌ను బట్టి స్తుతించండి.

సిస్టర్ రుక్మిణి వివాహం, విశ్వాస విద్యార్థుల ఆత్మీయ ఎదుగుదల, చదువుల కొరకు ప్రార్థించండి.

**సూర్యపేట:** ఎస్టీ హాస్టల్‌లో లభించిన విద్యార్థుల పరిచయాలు, ప్రారంభించబడిన బాలుర ఇబియస్‌ను బట్టి స్తుతించండి.

విద్యార్థుల పరిచయాలు, బైబిల్ స్టడీస్, బాలికల ఇబియస్ క్రమంగా జరుగునట్లు ప్రార్థించండి.

**జడ్చర్ల:** విద్యార్థుల పరీక్షలు, బాలికల బిబియస్ అర్థవంతంగా జరుగునట్లు, బాలుర ఇబియస్ క్రమంగా జరుగునట్లు ప్రార్థించండి.

**కోదాడ:** బ్రదర్ జోయల్ వివాహం నిశ్చయమైనందుకు, జరుగుతున్న భౌతిక సమావేశాలు, జరిగిన టెస్టిమోని రిట్రీట్‌ను బట్టి స్తుతించండి.

బ్రదర్ నాంచారయ్య కుమారుడు స్వస్థియాన్ ఆరోగ్యం కొరకు, బ్రదర్ జోయల్ వివాహం, విద్యార్థుల ఫలితాలు, ఔట్ గోయింగ్ విద్యార్థుల కొరకు, బ్రదర్ భాస్కర్, బ్రదర్ వీరబాబు గృహాల నిర్మాణం నిమిత్తం ప్రార్థించండి.

**నల్గొండ:** ఇయు, ఇజియఫ్ పట్ల, దేవుని నమ్మకత్వం, దయ, కాపుదల, నడిపింపు, బ్రదర్ ఎబెనెజరు నూతన గృహం, సిస్టర్ సౌజాతాకు కాలి నొప్పి నుండి స్వస్థత, యం.జి యూనివర్శిటీ విద్యార్థుల ఫాలో అప్‌ను బట్టి స్తుతించండి.

ఇయు, ఇజియఫ్ ప్రభావవంతంగా, అర్థవంతగా పనిచేయునట్లు, సిస్టర్ నయోమి కుటుంబం మరియు బ్రదర్ సుందర్ కుటుంబ ఆదరణ కొరకు, విద్యార్థులు, గ్రాడ్యుయేట్లు మరియు స్టాఫ్ కుటుంబానికి, దేవుని సహాయం, కాపుదల కొరకు ప్రార్థించండి.

**షాద్‌నగర్:** గత నెలలో దేవుడు చూపిన దయను బట్టి స్తుతించండి.

పరీక్షలు రాయనున్న విద్యార్థులు స్పర్ష, గోల్డీ, సునీత కొరకు, క్రమంగా బైబిల్ స్టడీస్ జరుగులాగున ప్రార్థించండి.

**ఈస్ట్ తెలంగాణ**

రీజినల్ కో-ఆర్డినేటర్: సహో.వేణు
డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్:
ఖమ్మం - సహో.దయాకర్
వరంగల్ - సహో.యం.అనీల్
స్టాఫ్: నూతన స్టాఫ్ కొరకు ప్రార్థించండి

**భద్రాచలం:** డిగ్రీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు వివిధ యూనివర్శిటీలలో వచ్చిన సీట్లను బట్టి స్తుతించండి.

బైబిల్ స్టడీస్ క్రమంగా జరుగునట్లు, స్థానిక గ్రాడ్యుయేట్లు పరిచర్యలో చురుకుగా పాల్గొనునట్లు, ప్రస్తుతం ఉన్న విద్యార్థులు పరిచర్య దర్శనం కలిగి నాయకులుగా తర్ఫీదు పొందునట్లు, యూనివర్శిటీలో చేరిన విద్యార్థులు అక్కడి పరిచర్యలో పాల్గొనునట్లు ప్రార్థించండి.

**పాల్వంచ:** గ్రాడ్యుయేట్స్ అందరూ పరిచర్యలో చురుకుగా పాల్గొనునట్లు, సింగిల్ గ్రాడ్యుయేట్స్ సిస్టర్ గ్రేస్ మెర్సి, సుకన్య, శాంతి, నోవా, లక్ష్మి, మంజుల వివాహాలు, లేడీ గ్రాడ్యుయేట్ల ఆరోగ్యం, బాలికల, బాలుర బిబియస్ కొరకు ప్రార్థించండి.

## సెంట్రల్ తెలంగాణ

రీజినల్ కో-ఆర్డినేటర్: సహో. ఆర్. వినయ్ కుమార్
డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్: నిజామాబాద్ - సహో. జి. మహారాజ్
మెదక్ - సహో. పి. నరేందర్
స్టాఫ్:
ఆర్మూర్-సహో.కె.రవికుమార్ & సహోదరి అరుణ కుమారి
సంగారెడ్డి - సహో.సి.హెచ్.ప్రభాకర్ & సహోదరి సుష్మ
స్టాఫ్ ఆన్ ప్రొబేషన్: సిద్దిపేట-సహో.సి.సిహెచ్.నాగరాజ్

**నిజామాబాద్ జోన్-1:** జరిగిన వుమెన్స్ డే రిట్రీట్, భౌతిక సమావేశాలను బట్టి స్తుతించండి.

నూతనంగా చేర్చబడిన విద్యార్థులు యంపిసిల ద్వారా బలపడునట్లు, బ్రదర్ ప్రమోద్, సిస్టర్ ప్రెయిజీల వివాహం, నిరుద్యోగ గ్రాడ్యుయేట్స్, ఔట్‌రీచ్, పయనీరింగ్ సెల్ నిమిత్తం ప్రార్థించండి.

**మెదక్:** ఇబియస్ ప్రారంభించునట్లు, స్థానిక విద్యార్థుల పరిచయాలు, బ్రదర్ వెంకటరత్నం ఆరోగ్యం, బ్రదర్ ఆనంద్ దంపతులకు సంతానం కొరకు, సిస్టర్ నిర్మల్ వివాహం, సిస్టర్ సునీత ఉద్యోగం నిమిత్తం ప్రార్థించండి.

**సంగారెడ్డి:** జరిగిన వాలెడిక్టరీ కార్యక్రమం, బ్రదర్ వీరేశం వివాహమును బట్టి స్తుతించండి.

బైబిల్ స్టడీస్ క్రమంగా, అర్థవంతంగా జరుగునట్లు, విద్యార్థుల పరీక్షలు, సిస్టర్ సుష్మ ప్రభాకర్ ఆరోగ్యం, బ్రదర్ ప్రశాంత్ కుమార్ ఉద్యోగం, గృహ నిర్మాణం నిమిత్తం ప్రార్థించండి.

## Premier Institutes

1. Praise God for the meeting of IIT Students on 17th March with Mr.LT Jeyachandran.
2. Pray that we may have University Engagement program to have a dialogue with non-Christian students of issues pertaining to the campuses and students.
3. Pray for team members Mr.Chris Joseph (HCU), Mr.Rajesh Dasari (SS Designate), Mr.Prabhakar Staff (IIT), Mr.Joshua (NIT), Mr.Peter.
4. Pray for good ministry at IIT Hyd, exclusive BBS and EBS at Urdu university, BITS, EFLU, NALSAR.

## Urban Students Department

1. Praise God for the team members Mr.Andrew, Mr.Sandeep Medikonda, Mr.Sridhar, Mr.Dayakar, Mr.Sunny.
2. Praise God for the regular bible studies at Kompally and Tarnaka.
3. Pray that we may start new bible studies in Central Telangana region.
4. Pray that we may have a program for Teens in Central Telangana region.

## Neighbors

1. Praise God for the recent team meeting.
2. Praise God for the involvement of team members. Mr.Eswar (BHEL), Mr.Ramarao (Jeedimetla), Ms. Kranthi (Dilshuknagar), Mr.Irfan, and Mr.Mabu Bhasha.
3. Pray for comparative study forum of Bible and Quran for interested graduates and students which happens monthly once.
4. Pray for an interfaith dialogue program whereby Christians and Muslim friends share their faith.

## FIS: International Students

1. Praise God for the team Mr.Prakash Rapaka, Mr.Rajkumar (staff), Mr. Arun (HCU), Olayinka (student from Nigeria).
2. Praise God for the regular fellowship meetings.
3. Pray that God may open doors to break new grounds.
4. Pray that we may have a refresher program for international students.



### ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు విజ్ఞప్తి

మే నెలలో వచ్చే ప్రార్థనాంశలకు ఏప్రిల్ 15వ తారీఖు లోపల ఇ.యు, ఇ.జి.యఫ్‌కు చెందిన ప్రాముఖ్యమైన రెండు స్తుతి మరియు రెండు ప్రార్థనాంశాలను మాత్రమే వివి ప్రేయర్ పాయింట్స్ లింక్ ద్వారా పంపించగలరు. రచనపై ఆసక్తి కలిగిన వారు తమ వ్యాసములు, కథలు, కవితలు editorvv2018@gmail.com కు పంపించగలరు.

నా పేరు నాగేశ్వర్. మాది బిచ్కుంద గ్రామం, కామారెడ్డి జిల్లా. నాకు ఐదుగురు అక్క చెల్లెలు, ఒక తమ్ముడు. మా అమ్మానాన్నలకు నేను రెండో సంతానం. మాది హిందూ కుటుంబం. నేను హిందూ సాంప్రదాయాలకు ఎక్కువ విలువ ఇచ్చే వాడిని. ప్రతి శనివారం గుడికి వెళ్లి శ్రీరామ నామ స్మరణ చేస్తూ చాలా నిష్ఠగా ఉండేవాడిని. తొమ్మిదవ తరగతి చదువుతున్నప్పుడు మా నాన్న కుటుంబాన్ని వదిలేసి పట్టించుకోనప్పుడు చాలా కష్టాలు అనుభవించాం. అదే సమయంలో మా అక్క ఆరోగ్యం బాగా లేనందున పాస్టర్ గారి దగ్గరికి వెళ్లి ప్రార్థన చేసుకోవడం ద్వారా దేవుడు ఆమెను స్వస్థపరిచాడు. అలా యేసుక్రీస్తును నా జీవితంలో తెలుసుకొన్నాను.




నేను ఇంటర్మీడియట్ చదువుతున్నప్పుడు యు.ఇ.యస్.ఐ పరిచయం అయింది. 2003 ఆగష్టు 13న ఇ-క్యాంపులో యేసుప్రభువును నా సొంత రక్షకునిగా అంగీకరించాను. అయినా పాపం చేస్తూ, పాపపు తలంపులతో బ్రతికాను. ఆ సమయంలో అసలు దేవుడు నన్ను క్షమిస్తాడా? అనే భయం కూడా ఉండేది. ఒకరోజు దేవుడు కీర్తనలు 103:12 వచనం ద్వారా నాతో మాట్లాడి నా పాపాలు క్షమించాడు. తిరిగి ఆయనతో సహవాసం కలిగి ఉండటానికి సహాయం చేశాడు.

కామారెడ్డిలో డిగ్రీ, సంగారెడ్డిలో బి.ఎడ్, నిజామాబాద్‌లో పీ.జీ పూర్తి చేసుకోవడానికి దేవుడు సహాయం చేశారు. విద్యార్థి దశలో బైబిల్ స్టడీస్ ద్వారా అనేక విషయాలు నేర్చుకున్నాను. ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ ఎమ్మెస్సీ బి.ఎడ్ పూర్తి చేసుకోవడానికి దేవుడు కృప చూపాడు. కుటుంబంలో వచ్చిన అనేక సమస్యలను సంభాలించాడనికి దేవుడు సహాయం చేశాడు. నా సమస్యలన్నింటిలో గ్రాడ్యుయేట్ అన్నవాళ్లు చూపించిన ఆదరణ నేనెప్పుడూ మరిచిపోలేను (ముఖ్యంగా నాకు జరిగిన యాక్సిడెంట్ విషయంలో). బోధన్‌లో సింగిల్ గ్రాడ్యుయేట్‌గా ఉంటూ 2009 నుండి 2014 వరకు పరిచర్యలో పని చేయడానికి దేవుడు సహాయం చేశాడు.

ఒకరోజు బిచ్కుందలో నేను మరియు నా స్నేహితుడు చర్చికి వెళ్తున్నామని తెలిసి బిచ్కుంద మఠాధిపతి మమ్మల్ని పిలిచి "మీరు ఈ విధంగా కులాన్ని మార్పిడి చేసుకోకుండా చర్చికి వెళ్లవద్దని" గట్టిగా బెదిరించాడు. అప్పటికే ఇ.యులో విన్న బోధల ద్వారా యేసుక్రీస్తు కోసం దేనినైనా విడిచిపెట్టాలని తెలుసుకొన్నాను. నాకు ఆటంకంగా ఉన్న కులాన్ని మార్చుకొన్నాను. ఆ రోజు అందరి ముందు నా క్రైస్తవ విశ్వాసాన్ని ప్రకటించడానికి దేవుడు సహాయం చేశాడు.

2015లో అన్న వాళ్లు నాకు ఒక వివాహ సంబంధాన్ని తీసుకొచ్చారు. ఆ సంబంధం వేరే కులం కావడం వల్ల కుటుంబంలో అనేక సమస్యలు ఎదుర్కొన్నాను, కానీ దేవుని పై ఆధారపడి ప్రార్థించినప్పుడు కుటుంబ సభ్యులు ఒప్పుకోవడానికి దేవుడు అద్భుతంగా సహాయం చేశాడు. ఆవిధంగా దేవుని చిత్తంలో నా కుటుంబం కట్టబడింది. నా వివాహ విషయంలో సహకరించిన బోధన్ గ్రాడ్యుయేట్స్, విద్యార్థుల సహాయాన్ని నేనెప్పుడూ మర్చిపోలేను.

కుటుంబంగా రెండు సంవత్సరాలు బాన్సువాడలో ఓపెన్ హోంగా ఉండి దేవుని పరిచర్యలో సహకరిస్తూ వచ్చాము. అక్కడ ఉన్నప్పుడు కుటుంబంగా పరిచర్యలో అనేక

విషయాలు నేర్చుకోవడానికి దేవుడు సహాయం చేశాడు. తరువాత నా భార్య ఉద్యోగరీత్యా మేము మద్నూర్ ప్రాంతానికి బదిలీ అయినాం.

2017లో నిజామాబాద్ పయనీరింగ్ సెల్ (యన్‌పిసి) ప్రారంభించబడింది. అందులో నేను కూడా ఒక సభ్యునిగా ఉన్నాను. యన్‌పిసి సభ్యునిగా ఉంటూ ఎల్లారెడ్డి, భీంగల్, ఆర్మూర్ ప్రాంతాల్లోని కళాశాలకు వెళ్లి ప్రార్థన చేసేవారం. ఎల్లారెడ్డి ప్రాంతానికి నన్ను ఇంచార్జ్‌గా నియమించారు. ఆ ప్రాంతాన్ని పలుమార్లు దర్శించి ప్రార్థన చేసినప్పుడు ప్రతిఫలంగా దేవుడు ఆర్మూర్, ఎల్లారెడ్డి ప్రాంతాలలో పరిచర్య ప్రారంభించడానికి దేవుడు సహాయం చేశాడు. ఇది యన్‌పిసి సెల్‌కు దేవుడు ఇచ్చిన అద్భుతమైన విజయం.

కుటుంబంగా మా జీవితంలో అనేక అనారోగ్య సమస్యల గుండా వెళ్ళినప్పుడు దేవుడు మా పక్షమున ఉండి సహాయం చేశాడు. మాకు మొదటి సంతానం, బాబు (పాల్ అగస్టీన్) పుట్టినప్పుడు ఆరోగ్యం సరిగా లేకపోవడం వల్ల ఆసుపత్రికి వెళ్లడంలో ఎంతో ఇబ్బందిని ఎదుర్కొన్నాం. నా భార్య రెండవ సారి గర్భం దాల్చినప్పుడు, హై బీపీ వల్ల గర్భంలోని శిశువు చనిపోయింది. దానివల్ల ఆమె మరణపు అంచుల వరకు వెళ్లి దేవుని కృపను బట్టి బ్రతికింది. అలాంటి పరిస్థితులలో దేవుడు తన వాక్యం ద్వారా చక్కగా మమ్మల్ని ఆదరించాడు. కొన్ని రోజుల తర్వాత దేవుడు మా ప్రార్థన విన్నాడు. మరల నా భార్య గర్భవతియై పాప క్వీనీకు జన్మనిచ్చింది. ఆ పాప విషయంలో కూడా కొన్ని అనారోగ్య సమస్యలను ఎదుర్కొన్నాం. చిన్న పాప ఎడమ చేయి పైకి లేవకపోవడం, లాక్‌డౌన్ సమయంలో ఎంతగానో ఇబ్బందులో ఆసుపత్రికి వెళ్లడం జరిగింది. ఎంతో చింతించాం కానీ దేవుడు తన మహా కృపను బట్టి పాప విషయంలో చక్కటి ఆరోగ్యాన్ని దయచేసి సహాయం చేశాడు. ఈ పరిస్థితుల్లో ఉన్నప్పుడు మా కుటుంబం కోసం ఎంతోమంది గ్రాడ్యుయేట్స్, విద్యార్థులు ప్రార్థన చేశారు. వారు చేసిన మేలు మరిచిపోలేనిది.

మద్నూర్ మహారాష్ట్రకు సరిహద్దు. ఆ ప్రాంతంలో విగ్రహారాధన, హిందుత్వం బలంగా ఉంది. ఒక్క సంఘం కూడా లేదు. ప్రస్తుతం నేను మహారాష్ట్రలోని దెగ్లూర్ అనే ప్రాంతంలో టీచర్‌గా పనిచేస్తు మద్నూర్, బిచ్కుంద, జుక్కల్ ప్రాంతాల్లో ఇ.యు పరిచర్యలో పని చేయడానికి దేవుడు సహాయం చేస్తున్నాడు. ఎన్నో వ్యతిరేక పరిస్థితుల మధ్య పరిచర్య చేయడానికి దేవుడు సహాయం చేయులాగున మీ వ్యక్తిగత ప్రార్థనలో మా కుటుంబాన్ని జ్ఞాపకం చేసుకోండి.

ఈ విధంగా హిందూ కుటుంబంలో ఉన్న నన్ను దేవుడు రక్షించడమే కాకుండా కుటుంబంగా తన పరిచర్యలో వాడుకుంటున్న ఆయనకే మహిమ ఘనత ప్రభావములు చెల్లును గాక!! ●

**నాగేశ్వర్,** మహారాష్ట్రలోని దెగ్లూర్ ప్రాంతంలో టీచర్‌గా పనిచేస్తున్నారు. ప్రస్తుతం బాన్సువాడ ఇజియఫ్‌లో పాల్గొంటున్నారు.

## వార్తలు

- **భారత 24వ ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ)గా సుశీల్ చంద్ర బాధ్యతలు చేపట్టారు.**
- **భారత సర్వోనత న్యాయస్థానం 48వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ నూతలపాటి వెంకటరమణ నియమితులయ్యారు.**
- **ఈ-పంచాయతీ విధానం అమల్లో తెలంగాణ మొదటి స్థానంలో నిలిచిందని పంచాయతీరాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలిపారు.**
- **ఆసియా రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ సరిత మోర్ (హరియాణా, సోనెపట్) పసిడి పతకాన్ని సొంతం చేసుకుంది.**
- **భారత హాకీ జట్టు మాజీ కోచ్ హరేంద్రసింగ్ అమెరికా పురుషుల జట్టు ప్రధాన కోచ్‌గా నియమితుడయ్యారు**

జీవిత గాథ



# జాన్ సంగ్
## (1901-1944)

- రూత్ వినయ్

ఈ భూమిపై కేవలం 43 సంవత్సరాలలో సంపూర్ణమైన దేవుని పరిచర్యను పూర్తి చేసిన వ్యక్తులలో ఒకడిగా జాన్ సంగ్‌ను పేర్కొనవచ్చు. ఇతడు రసాయనశాస్త్రంలో పండితుడు. సైన్స్ పట్ల విశేషమైన మక్కువ కలిగినవాడు. ఇతడు తన జీవితాన్ని ఒక తిరుగుబాటుదారునిగా ప్రారంభించాడు. చైనా దేశంలోని స్థానిక వెస్లియన్ మెథడిస్ట్ చర్చి పాస్టర్‌కు ఆరవ బిడ్డగా జన్మించిన జాన్ సంగ్, తన తోబుట్టువులతో తరచు గొడవ పడేవాడు. కోపం మరియు మొండి పట్టుదల గల వ్యక్తి. అటువంటి జాన్ సంగ్ దేవుని గొప్పతనాన్ని వ్యక్తిగతంగా తెలుసుకొని ఆ సత్యాన్వేషణలో తాను పొందిన బిరుదులను, డిగ్రీలను త్యజించాడు.

"హెన్స్ ఫోర్త్" (Hence Forth) అనే తన డైరీలో, 1934వ సంవత్సరంలో ఇలా వ్రాసుకున్నాడు, **"నేను ఆత్మలను కాపాడటానికి అన్ని విధాల ప్రయత్నిస్తాను. సమయాను కూలతను మరి ఏ ఇతర విషయాలను పట్టించుకోను. ఒక గొఱ్ఱెను కాపాడటం, అన్ని ఇతర పనుల కన్నా ముఖ్యం. చార్లెస్ ఫిన్నీ, డిఎల్ మోడీ, జాన్ వెస్లీలకు ఇచ్చిన అదే ఆత్మను దేవుడు నాకు కూడా దయజేయును గాక. దేవుడు అలా చేయకపోతే నేను చనిపోతాను".**

### బాల్యము మరియు విద్యార్థి జీవితం

జాన్ సంగ్ 1901 సెప్టెంబర్ 27న చైనాలోని ఫుజియాన్ (Fujian) ప్రావిన్స్ లోని హాంగ్ చెక్ (Hong Check)అనే గ్రామంలో జన్మించాడు. ఆయనకు 'దేవుని దయ' అనే అర్థం వచ్చేలా 'జు ఎన్' (Zhu En) అనే పేరును పెట్టారు. తర్వాత అతడు 'షాంజీ' అనే మరో పేరును స్వీకరించాడు. దీని అర్థం 'ఘనమైన మరియు పొదుపు' ఇది అతని వ్యక్తిత్వాన్ని సంపూర్ణంగా చిత్రీకరిస్తుంది. తన యవ్వనంలో ఆయనను 'చిన్న పాస్టర్' అని కూడా పిలిచేవారు. ఎందుకంటే అతడు తన తండ్రితో కలిసి పరిచర్యలో సహాయం చేసేవాడు. అతడు తన తండ్రిని అనుకరిస్తూ పూర్తికాల పరిచర్యకు వస్తాడని అనుకున్నప్పటికీ, 1920లో ఓహియో వెస్లియన్ యూనివర్సిటీలో కెమిస్ట్రీ చదవటానికి అమెరికా దేశానికి వెళ్ళాడు. అతడు కేవలం ఆరు సంవత్సరాలలో తన పీహెచ్‌డీని పూర్తి చేశాడు. తన చదువుకు కావలసిన డబ్బు కోసం అతడు అనేక రకాల చిన్న చిన్న ఉద్యోగాలు సైతం చేశాడు. వంటపాత్రలు కడగటం, పచ్చిక బయలు శుభ్రం చేయడం మొదలగు పనుల ద్వారా డబ్బు సంపాదిస్తూ తన చదువును ముగించాడు. ఆ దినాలలో అతనికి యేసుక్రీస్తుతో వ్యక్తిగత సంబంధం లేదు. తనకున్న డిగ్రీతో సామాజికంగా ఎక్కువ డబ్బులు సంపాదించే పదవులకు ఆశించక, న్యూయార్క్‌లోని యూనియన్ థియలాజికల్ సెమినరీలో ప్రవేశించాడు. ఈ సమయంలో అతడు వేదాంత పరంగా ఉపాధ్యాయులు ప్రోత్సహించిన అనేక మార్గాలను అన్వేషించాడు. హిందూ మంత్రాలను పఠించాడు మరియు 'దావో డి జింగ్' అనే చైనీయుల వేదాంతాన్ని ఆంగ్లంలోకి అనువదించాడు. కానీ జాన్ సంగ్ కు ఇవేవి సంతృప్తినివ్వలేదు. అతను తన డైరీలో ఇలా వ్రాసుకున్నాడు, **"నా ఆత్మ అరణ్యంలో ఉంది. నేను నిద్ర పోలేను, తినలేను. నా విశ్వాసం దిక్సూచి లేకుండా తుఫానులో నడిచే ఓడ లాంటిది. నా హృదయం తీవ్రమైన అసంతృప్తితో నిండి ఉంది".** 1927లో పరిశుద్ధాత్మ దేవుని ద్వారా ఆయన జీవితం మార్చబడింది. దేవుని నిజమైన సందేశం అతని జీవితాన్ని పూర్తిగా ప్రభావితం చేసింది.

### మానసిక ఆశ్రమంలో జాన్ సంగ్

జాన్ సంగ్‌లోని మార్పును అతని ప్రొఫెసర్లు పెద్దగా

పట్టించుకోలేదు. వీరు అతనిని ఒక మానసిక ఆశ్రమానికి పంపించారు. అక్కడ ఉన్న సమయంలోనే ఏడు నెలల్లో బైబిల్‌ను 40 సార్లు చదివాడు. తర్వాత కాలంలో అతడు ఇదే తన ప్రామాణికమైన మరియు ఏకైక వేదాంత శిక్షణ అని ప్రకటించాడు.

## చైనా దేశానికి మిషనరీగా

1927లో మానసిక ఆశ్రమం నుండి విడుదలైన తర్వాత జాన్ సంగ్ చైనా దేశానికి తిరిగి వచ్చాడు. అక్కడే ఆత్మలను దేవుని కొరకు సంపాదించాలని ఆరాటపడ్డాడు. అతని తల్లిదండ్రులు అతనికి ఒక యువతితో వివాహం ఏర్పాటు చేశారు. అతనికి ముగ్గురు పిల్లలు జన్మించారు. అతడు తన సువార్త పర్యటనలో ఉన్నప్పుడు, వారి సంక్షేమం గురించి చింతిస్తూ తన భార్యకు ఉత్తరాలు రాసేవాడు. సువార్త ప్రకటించడానికి అతడు చైనా, ఆగ్నేయాసియా అంతటా పర్యటించాడు. వేలాది మంది దేవునిని తమ స్వంత రక్షకునిగా స్వీకరించారు. **"మనిషి మొత్తం ప్రపంచాన్ని సంపాదించినా, తన ప్రాణాన్ని పోగొట్టుకుంటే అది ఏమి ప్రయోజనం?"** అనే వాక్యాన్ని సవాలు చేసేవాడు. తన నిజాయితీ, వాక్య సత్యాలను కఠినంగా అమలు పరచడం ద్వారా అతడు లెక్కలేనన్ని ఆత్మలను దేవుని కొరకు సంపాదించగలిగాడు.

## ప్రార్థన ద్వారా దేవుని పై ఆధారపడడం

జాన్ సంగ్ యొక్క ఆత్మీయ బలం వెనుక ఉన్న రహస్యం, బైబిల్ నందు లోతైన జ్ఞానం మరియు స్థిరమైన ప్రార్థన. ప్రతిరోజు ఉదయాన్నే రెండు లేదా మూడు గంటలు ప్రార్థించేవాడు. **"నేను అప్రమత్తంగా, ఉత్సాహంగా ప్రార్థన చేయడానికి తెల్లవారుజామున మేల్కొంటాను"** అని తన డైరీలో వ్రాసుకున్నాడు. అతడు ప్రార్థన ద్వారా యేసు క్రీస్తుతో ప్రత్యక్షమైన సన్నిహిత సంబంధం కలిగి ఉండేవాడు. ప్రార్థన చేస్తున్నప్పుడు "యేసు తనతో కలిసి ఉండే మంచి స్నేహితుడు" అని తెలియజేసేవాడు.

## జాన్ సంగ్ పరిచర్యలోని వివిధ భాగాలు

1931లో జాన్ సంగ్ తనకు 15 ఏళ్ల పరిచర్య ఉంటుందని దేవుడు వెల్లడిపరిచాడని తన మిత్రులకు తెలియజేశాడు. ఇవి సంగ్ యొక్క ఖచ్చితత్వాన్ని నిరూపించాయి. 15 ఏళ్లను ఐదు కాలాలుగా విభజించాడు.

1. చైనాకు తిరిగి వచ్చినప్పుడు ప్రారంభమైన "నీరు" కాలం.
2. వివిధ సంఘాలు ఆయనను బోధించడానికి ఆహ్వానిస్తూ తలుపులు తెరిచిన "డోర్" కాలం.
3. పవిత్రాత్మను, సంగ్ మరియు అతని ప్రసంగాలను వినుచున్న వారిపై ప్రభువు కుమ్మరించిన "డోవ్" కాలం.
4. జపాన్ దేశస్థుల ఆక్రమణల ద్వారా చైనాలో రక్తం పారిన "రక్తం" కాలం.
5. అతను ఆసుపత్రిలో అనేక శస్త్రచికిత్సల ద్వారా శ్రమపడిన "సమాధి" కాలం.

జాన్ సంగ్ "చైనా దేశపు బాప్తిస్మమిచ్చు యోహాను" అని పిలువబడ్డాడు. అతడు నీతి కథలు, నిజ జీవిత కథలు, వ్యక్తిగత సాక్ష్యాలను బైబిల్ సత్యాల దృష్టాంతాలుగా ఉపయోగించేవాడు. భక్తుల తప్పులను మందలించే వాడు. ఒక బోధకుడు తాను చేసిన తప్పుల ద్వారా నేర్చుకున్న విషయాలను తప్పక మాట్లాడాలని, బైబిల్ సిద్ధాంతాలతో పాటు క్రీస్తు అడుగుజాడలలో నడవాలని ఆయన ఆకాక్షించాడు.

## శరీరంలోని ముల్లు ద్వారా బాధించబడుట

జాన్ సంగ్ పేగు క్షయ అనే వ్యాధి ద్వారా బాధపడ్డాడు. **"నా శరీరం నుండి దుర్వాసన వస్తుంది మరియు క్షీణించింది, కానీ నా పెదవులు ఇంకా మంచివి కనుక నేను దేవుని ప్రార్థించగలను"** అని అతడు తన డైరీలో వ్రాసుకున్నాడు. అతడు అనారోగ్యంతో ఉన్నప్పుడు "వాంగ్ మిస్యూ" అనే ఒక సహోదరి సహాయంతో అతని చిన్ననాటి అనుభవాలతో సహా అనేక అంశాలను అతడు వివరిస్తూ "నా సాక్ష్యం" (My Testimony) అనే డైరీని రాశాడు. 1931 నుండి 1938 కాలంలో అతని పరిచర్య గురించి వివరిస్తూ "ఏ కంటిన్యూషన్ ఆఫ్ మై టెస్టిమోని – రికలెక్షన్స్ ఆఫ్ మై వర్క్స్" అనే పేరుతో వ్రాసాడు. ఆ సమయంలో చైనా ఎదుర్కొంటున్న రాజకీయ గందరగోళ పరిస్థితుల కారణంగా "జెంగ్ డయిలాంగ్" అనే సహోదరి వీటిని రాయడంలో సహకరించడమే కాకుండా మాన్యుస్క్రిప్ట్‌లను అడవిలో భద్రపరచడానికి తన ప్రాణాలను పణంగా పెట్టింది.

## జాన్ సంగ్ ఆఖరి సందేశం

"భవిష్యత్ పని, ప్రార్థన యొక్క పని" అని జాన్ సంగ్ తన ఆఖరి సందేశంలో సంఘానికి తెలియజేశాడు. 1944లో అతడు తీవ్ర అనారోగ్యంతో మరణించాడు. అతను చనిపోయేముందు ఆందోళన చెందుతున్న తన భార్యతో ఇలా అన్నాడు. **"భయపడవద్దు! ప్రభువైన యేసు తలుపు వద్ద ఉన్నాడు. భయపడటానికి ఏముంది? అందమైన ఈ భూమి మీద కంటే సిలువలోనే నా కీర్తి, యేసే నా ప్రపంచం"** అనే చివరిమాటలతో ఆగస్టు 18న తన ప్రియమైన ప్రభువు సన్నిధానానికి కొనిపోబడ్డాడు. అతి స్వల్ప జీవితకాలంలో అత్యంత ప్రభావవంతమైన పరిచర్యను జరిగించిన జాన్ సంగ్ జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకం •

(పై వ్యాసం ఇంటర్నెట్ వనరుల ఆధారంగా వ్రాయబడింది)

**రూత్ వినయ్,** గర్ల్స్ మినిస్ట్రీ డిపార్ట్‌మెంట్ సెక్రెటరీ మరియు కూకట్ పల్లిలో గ్రాడ్యుయేట్‌గా ఉంటున్నారు



# విద్యార్థి పరిచర్య ద్వారా క్రీస్తు వెలుగులోనికి వచ్చిన
# ఒక మహమ్మదీయురాలి యదార్థ గాథ

**– యస్‌కె. ఉమర్ బీ**

ప్రభువైన యేసుక్రీస్తు నామంలో అందరికీ వందనాలు. నా పేరు యస్. ఉమర్ బీ. మాది ముస్లిం కుటుంబం. నేను మాత్రమే మా కుటుంబంలో రక్షించబడ్డాను. మాది పెద్ద కుటుంబం. నాకు ఐదుగురు సహోదరీలు, ఇద్దరు సహోదరులు ఉన్నారు.

పదవ తరగతి వరకు మా ఊరి పక్కన చదువుకున్నాను. ఇంటర్ చదవడం కోసం ఖమ్మం హాస్టల్‌లో చేరాను. అక్కడ అందరూ బైబిల్ చదవడం, ప్రార్థన చేసుకోవడం చూశాను. నాతోపాటు మా ఊరి వాళ్ళు ఉన్నారు. వాళ్లు క్రైస్తవులు. అందులో కవిత అనే ఒక అక్క నన్ను బైబిల్ చదువు, చర్చికి రా అని అడిగేది. నేను తనకు భయపడి ఆదివారం చర్చికి క్రమంగా వెళ్లాను కానీ నాకు ఏమీ అర్థమయ్యేది కాదు. అయినా ప్రశాంతంగా ఉండేది. నాకు అల్లా, సాయి బాబా అంటే భక్తి ఎక్కువగా ఉండేది. అందుకే యేసుప్రభు గురించి తెలుసుకోవాలని ఆశ ఉండేది కాదు. కానీ ఆయన అంటే అభిమానం ఉండేది. ఆ అక్క డిగ్రీ పూర్తి చేసుకొని వెళ్ళిపోయింది. అయినా నేను చర్చికి వెళ్ళటం మానేయ్యలేదు. ఎందుకు క్రమం తప్పకుండా వెళ్లానో నాకే అర్థం కాలేదు. నేను వెళ్లే చర్చిలో శ్రావణి అనే సహోదరీ నన్ను పరిచయం చేసుకుంది. అప్పుడు నేను డిగ్రీ సెకండ్ ఇయర్ చదువుతున్నాను. తను నా కోసం హాస్టల్‌కి వచ్చేది. నీ గురించి తరచూ ప్రార్థన చేస్తున్నాను, నీవు ప్రార్థన చేసుకో, రక్షణ అంటే తెలుసా, రక్షణ గురించి ప్రార్థన చేసుకో అని చెప్పేది.

రక్షణ అంటే ఏమిటి, అక్క నాకు ఎందుకు ఇలా చెప్తుంది అని ఆలోచించాను. నాకు అల్లా అంటేనే ఇష్టం. ఆ తర్వాతే ఏ దేవుడైనా అని అనుకునేదానిని. అక్క నా కోసం హాస్టల్‌కి ప్రతిరోజు వచ్చేది. ఒకసారి నన్ను ఇ–క్యాంపు ఉంది వస్తావా అని ఆహ్వానించింది. నేను రంజాన్ సెలవులకు ఇంటికి వెళ్లాను. తప్పించుకున్నాను కదా అనుకున్నాను. మరలా మినీ డిటి క్యాంప్ ఉంది రా, అప్పుడు రాలేని వాళ్ల కోసం ప్రత్యేకంగా పెడుతున్నారు అని చెప్పింది. సరే! తప్పేలా లేదు అని ఒప్పుకున్నాను. 2012 ఫిబ్రవరిలో క్యాంపు జరిగింది. ఆ క్యాంపుకు నేను వెళ్ళాను. క్యాంపుకు చాలా మంది విద్యార్థులు వచ్చారు. ఆ క్యాంపులో దేవుడు ఎలా ఉంటాడు, పాపం అంటే

“ నీకు ఏ మేలు జరిగింది, ఆయనను విడిచిపెడితే నీకున్న దారిద్ర్యం పోతుంది అన్నారు. నేను ఆయనను విడిచిపెట్టను. నా దేవుడు యేసు ప్రభువే, నాకు ఎప్పటికీ మేలే జరుగుతుందని చెప్పాను.

ఏమిటి అనే విషయాల గురించి చెప్పారు. మనం ఏదో తప్పు చేస్తే పాపులం కాదని పుట్టుకతోనే పాపులమని చెప్పినప్పుడు ఆశ్చర్యం కలిగింది. దేవుళ్ళుగా పిలవబడే వాళ్ళు నిజమైన దేవుళ్ళు కాదని మన కోసం ఎవరైతే నిజంగా ప్రాణం పెడతారో ఆయనే నిజమైన దేవుడని, అలాంటి వ్యక్తి ఒక్క యేసు ప్రభువేనని చెప్పారు. ఆయన మనల్ని నరకం నుండి తప్పిస్తాడని, పాపాల్ని పశ్చాత్తాపంతో ఒప్పుకుంటే క్షమిస్తాడని చెప్పడంతో నాకు నిజమే అనిపించి ఫిబ్రవరి 12న యేసయ్య దగ్గర నేను చేసిన పాపాలను ఒప్పుకొని ఆయనను నా సొంత రక్షకునిగా హృదయంలోనికి ఆహ్వానించాను.

మేము మహమ్మదీయులం కదా ఇలా చేయవచ్చా అని భయపడేదానిని. ఎందుకంటే, నమాజ్ చదవాలి, జకాత్ ఇవ్వాలని, తప్పులు చేయకుండా ఉండాలని ఖురాన్‌లో ఉందని చెప్పేవారు. అల్లాని తప్ప వేరొక దేవుడిని ఆరాధించకూడదు అని ఉంది. నాకు ఉన్న సందేహాలను అక్కడ ఉన్న సరిత, శ్రావణి అక్క వాళ్ళను అడిగి నివృత్తి చేసుకున్నాను.

రక్షించబడక మునుపు సినిమాలు బాగా చూసేదానిని. పాటలు పాడడం, లోకంలో ఉన్న వాటికి త్వరగా ఆకర్షితురాలినైనా భయం ఉండేది కాదు. ఇప్పుడు రక్షించబడ్డాక ఏదైనా చిన్న తప్పు చేయాలన్నా నన్నెవరో గమనిస్తున్నారు అనే భావన కలిగింది. ఏది చేయాలన్నా భయమేసేది. నన్ను ఎవరో నడిపిస్తున్నారు అనిపించేది.

నా డిగ్రీ పూర్తి అయింది. ఇంటి దగ్గర బి.ఎడ్ చేశాను. సహవాసానికి, పరిచర్యకు దూరమయ్యాను కానీ ఇంటిలో ప్రార్థన చేసుకునే దానను. బి.ఎడ్ తరువాత ఎమ్మెస్సీ ప్రవేశ పరీక్ష రాశాను. నాగార్జున యూనివర్సిటీలో సీటు వచ్చింది. అక్కడి ఇ.యుకు పరిచయమయ్యాను. క్వయిట్ టైం ఎలా చేసుకోవాలో నేర్చుకున్నాను. ఇబియస్, బిబియస్‌కు హాజరయ్యాను.

మాకు సీనియర్ అడ్వైజర్స్‌గా ఉన్న కిషోర్, సురేష్, అన్నవాళ్ళు, సుగుణ, కరుణ అక్కవాళ్ళు మమ్మల్ని చక్కగా దేవునిలో నడిపించే వాళ్ళు. ఎమ్మెస్సీ సెకండ్ ఇయర్ లో నేను బిబియస్ ఇంచార్జ్‌గా ఉన్నాను. పరిచర్య చేసేటప్పుడు చదువులో వెనక పడతానేమోనని భయం వేసేది కానీ చదువుకు, పరిచర్యకు తగిన సమయం ఏలా ఇవ్వాలో క్యాంపస్‌లో నేర్చుకున్నాను. నంబూరులోనే మాకు ఇసి, డిటి, యల్‌టి క్యాంపులు జరిగేవి. నేను 2016లో ఎమ్మెస్సీ 80 శాతంతో ఫస్ట్ రావడానికి దేవుడు నాకు ఎంతో సహాయం చేశారు. ఇది కేవలం ఆయన కృప. ఆయన పని చేసినప్పుడు తగిన ప్రతిఫలం ఇస్తాడని తెలుసుకున్నాను.

ఎమ్మెస్సీ తర్వాత నాకు 2016లో ఆరోగ్య సమస్య వల్ల థైరాయిడ్ ఆపరేషన్ జరిగింది. నాకు ఇలాంటి సమస్య ఉందని నాకే తెలియదు. నేను ఎమ్మెస్సీ సెకండ్ ఇయర్‌లో ఉన్నప్పుడు మా మేడమ్ ప్రొ.సునీత నన్ను ఎప్పుడూ పలకరించడం, గమనించడం జరిగేది. ఆమె ఇయుకు వెళ్తుందని నాకు తెలియదు. మేడం ఆరోగ్య విషయంలో సలహా ఇచ్చేవారు. నాకు ఆపరేషన్ అయ్యేవరకు నన్ను విడిచిపెట్టలేదు. తనతో పాటు గుంటూరు గ్రాడ్యుయట్స్ కిషోర్, సురేష్, అంకారావ్ అన్నవాళ్ళు, సుగుణ, కరుణ అక్కవాళ్ళు సహాయం చేసారు. ఆసుపత్రికి వచ్చి ప్రార్థన చేస్తుండడంతో అది చూసి మా కుటుంబ సభ్యులు ఆశ్చర్యపోయేవాళ్ళు.

ఆసుపత్రిలో ఉన్నప్పుడు కృంగి పోయి దేవునిని దూషించాను. అన్న, అక్క వాళ్లు నాకు ధైర్యం చెప్పి విశ్వాసంతో ఉండమని ప్రోత్సహించేవాళ్ళు. దేవుడు సహాయం చేస్తారని విశ్వసించాను. ఆ సమయంలో విశ్వాసంను కలిగి ఉంటూ దేవుడి మీద ఆధారపడడం నేర్చుకున్నాను. దేవుడు, 1 పేతురు 1:24 ద్వారా తన వాగ్దానమిచ్చి నన్ను స్వస్థపరిచారు.

ఒకప్పుడు అన్నిటితో పాటు యేసయ్యను ప్రేమించే దానిని. ఇప్పుడు యేసయ్య తర్వాతనే అన్నిటినీ ప్రేమిస్తున్నాను. ఇప్పుడు నిజమైన సంతోషాన్ని కనుగొన్నాను. అలాగే, చీకటి తర్వాత వెలుగు వచ్చినట్టు నాకు ఆ శ్రమ తరువాత మంచి ఆరోగ్యాన్ని పొంది ఉద్యోగం చేస్తున్నాను. అందరితో పాటు సంతోషంగా జీవిస్తున్నాను. యోబు గ్రంథం నాకు బాగా ఇష్టం. అది ఎక్కువగా చదవడం వలన శ్రమ కలిగిందని భయపడ్డాను. కానీ ఇప్పుడు ఆ భయం పోయింది. ఎందుకంటే శ్రమలు శిక్షలు కావని, అవి దేవునిని మహిమ పరచడానికేనని తెలుసుకున్నాను.

రక్షించబడక మునుపు నాకు జీవితమంటే ఏమిటో తెలియలేదు. రక్షించబడ్డాక జీవితమంటే ఏమిటో, జీవితంలో విలువైనది ఏదో తెలుసుకున్నాను. ఆ విలువైనది ఏదో కాదు నా “క్రీస్తే”.

మాది పెద్ద కుటుంబం కావడంతో వివాహం విషయంలో నేనే ధైర్యం చేయలేకపోతున్నా. నాకు ప్రభుత్వ ఉద్యోగం రాలేదని, మా ఇంట్లో అందరూ నువ్వు యేసయ్యను విడిచి పెట్టు, నీకు ఏ మేలు జరిగింది, ఆయనను విడిచిపెడితే నీకున్న దారిద్ర్యం పోతుంది అని తిడుతున్నారు. నేను ఆ సమయంలో మా అమ్మతో, ‘నాకు మంచైనా, చెడైనా యేసయ్యే. నేను ఆయనను విడిచిపెట్టను. నా దేవుడు యేసు ప్రభువే, నాకు ఎప్పటికీ మేలే జరుగుతుందని’ చెప్పాను. దేవుని కృపను బట్టి రక్షింపబడ్డాను, చదువుకున్నాను, ఆరోగ్యంగా ఉన్నాను. ఇంత మేలు చేసిన దేవునికి కృతజ్ఞతలు చెల్లిస్తున్నాను ●

**యస్‌కె. ఉమర్ బీ,** తిరువూరు ఇయు పరిచర్యలో పాల్గొనుచున్నారు

(నైబర్స్ సెల్ వారి సేకరణ)

కథానిక



# అంతరంగం

- వి. శ్యామలా కృపారావు

"రచయితలు గానో, ఇతరులు శ్లాఘించే లాగా గొప్ప కార్యాలు చేసినా వాళ్లు గానో, ప్రార్థనాపరులు గానో, మంచి వక్తల లాగానో ఎదుటివారికి అహర్నిశలు పరోపకారం చేసేవాళ్ళు లాగానో, లేక అసలు ఎన్నడు ఏ పేరు ప్రఖ్యాతులు పొందని వాళ్ల లాగానో నిజమైన పరిశుద్ధులు ఎందరో ఉంటారు. వాళ్లంతా అంతరంగాల్లో పవిత్ర జీవితం నెరిపి, ఎక్కడో లోయల్లో, కొండవాగుల ఒడ్డున విరబూసిన పుష్ప గుచ్ఛాలాగా తమ పరిమళాలు వెదజల్లి వెళ్ళిపోయారు.

ఇది చదువుతూ చేతిలో ఉన్న పుస్తకం పక్కన పెడుతూ ఆలోచనలో పడ్డాను. నిజంగా చాలామంది పరిశుద్ధులు పరిమళాలు వెదజల్లి దేవుని ఆహ్వానం అందుకుని వెళ్లిపోయారు. పోయిన మార్చి నెల నుండి ఈ మార్చి నెల వరకు ఎందరో వెళ్ళిపోయారు. మరణానికి కారణం ఏదైనా కానీ, వారందరూ ఆహ్వానం మేరకు వెళ్లిపోయారు. ఒకరు వెదజల్లిన పరిమళాలు మరిచి, మాసి పోకముందే మరొకరు... ఆ తర్వాత ఇంకొకరు... వెళ్లిపోయారు. మన కంటే ముందుగానే వెళ్లిపోయారు మనం వెళ్ళినప్పుడు మనకు ఆహ్వానం పలకడానికి.

> "తీరిగ్గా కూర్చొని ఖాళీగా ఉండటం కంటే చుట్టూ ఉన్న పనులు, నా ద్వారా ఆగిపోయిన పనులు చేయడం ఎంతైనా అవసరం

**వర్షించి వెళ్ళిన కలం... ప్రసాద్ అన్న**
**వికసించి వెళ్ళిన కమలం... కమల అక్క**
**పరిమళాలు వెదజల్లిన ప్రవీణ్ అన్న**
**తన యజమాని పిలిచే దాకా శ్రమించి పని చేసిన**
**శ్యామ్ కమలేషన్ అంకుల్**
**ఇలా ఒకరేమిటి తమ సాక్ష్య పరిమళాలను వదిలి**
**వెళ్లిన ఎందరో గ్రాడ్యుయేట్లు... సంఘ పెద్దలు...**
**కుటుంబ పెద్దలు.**

దేవుడు అనుమతించి, ఆహ్వానిస్తే వారి వెనకే పరలోకానికి ప్రయాణం కట్టాల్సిన నేను... గుర్తుగా వదిలి వెళ్ళడానికి, గుర్తించి, గుర్తు చేసుకోవడానికి, గుర్తుగా ఉండడానికి నాలో ఏమి ఉన్నాయి. ఇలా నా ఆలోచనలు పరిపరి విధాలుగా సాగుతున్నాయి. వాళ్ళందరూ చేయగా... చేయగా మిగిలిన పని ఏమైనా ఉందా? నేను ఏ పని చేయగలను?

రూపాంతరం ఎప్పటికీ కొండపైనే స్థిరంగా నివాసం ఏర్పరచుకొని ఉండడానికి కాదు. అలా అక్కడే ఉండటానికి అనుమతి లేదు. క్రిందకు దిగి లోయల్లో, గచ్చ పొదల్లో నడిచి... నడుము వంచి శ్రమించి పని చేయాల్సిన పనులు చాలానే ఉన్నాయి. కొండ మీద కాదు.... ఆయన అనుమతించిన చోట... యేసు తప్ప ఇంకెవరు నీకు కనిపించకూడదు. ఆయనలోనే సమస్తం ఉన్నాయి. చదువు... ఉద్యోగం... కుటుంబం... పని... పరిచర్య...

**చేయుటకు చేతనైన పని**
**శక్తి వంచన లేకుండా చేయి...**
**ఆ పనిలో శ్రమించు...**
**చెమటోడ్చి సామర్థ్యం సాధించు**
**నైపుణ్యం ప్రదర్శించు...**
**అప్పుడు మామూలు మనుషుల యొద్దకు కాదు**
**రాజుల యొద్దకే తేబడతావు...**

ఎవరో సౌమ్యంగా... చల్లని మెల్లని స్వరంతో మాట్లాడుతున్న మాటలు నా ఆత్మీయ చెవులకు వినబడుతున్నాయి. చాలా స్పష్టంగా... ఎలాంటి గందరగోళం లేకుండా


**విద్యార్థి అయితే... చదువులో రాణించి**
**ఇతర విద్యార్థులకు మాదిరిగా ఉంటూ**
**కళాశాల క్షేత్రంలో సువార్త బీజాలు వేయగలను.**
**గ్రాడ్యుయేట్‌నైతే... సంఘంలో, సమాజంలో**
**కుటుంబంలో, పరిచర్యలో... నా వంతు కృషి**
**చేస్తూ... ఇతర గ్రాడ్యుయేట్స్‌తో కలిసి పని**
**చేయగలను.**
**పెద్దన అయితే... పరిచర్యలో తగిన సలహాలు**
**ఇస్తూ... ప్రార్థిస్తూ... తగిన వారిని పరిచర్యకు**
**ప్రోత్సహించగలను...**

ఏ పరిస్థితిలోనైనా నేను చేయవలసిన పని మిగిలే ఉంది... పూర్తి కాలేదు. కొన్నిచోట్ల పని ప్రారంభం కూడా అవ్వలేదు... ఈ విషయాలన్నీ ఈసారి ఎవరో... చెప్పకుండానే అవగాహన అవుతున్నాయి... ఎలాంటి గందరగోళానికి తావు లేకుండా.

ఏ పనికి నేను సరిగ్గా సరిపోగలను అని ఆలోచిస్తూ... నా సమయాన్ని వృధా పరచకుండా, చేయడానికి చేతనైన మంచిపనిని చేస్తే ప్రభువు ఎప్పుడు కాదనడు. ఒకవేళ ఒక ప్రత్యేకమైన పనిని నేను చేయాలని ఆయన ఉద్దేశిస్తే... ఆయనే ఇస్తాడు... ద్వారాలు తెరుస్తాడు. తీరిగ్గా కూర్చొని ఖాళీగా ఉండటం కంటే చుట్టూ ఉన్న పనులు, నా ద్వారా ఆగిపోయిన పనులు చేయడం ఎంతైనా అవసరం అనుకున్నాను మనసులో దృఢంగా.

**తోటలోకి తిరిగి వెళ్తాను**
**సాయంత్రం అయ్యేదాకా శ్రమించి పని చేస్తాను**
**పూడి పోయిన పాదులు త్రవ్వి**
**పాడైన పందిళ్ళు మళ్లీ కడతాను**
**నాకు చేతనైనంత మట్టుకు నీతోటను సింగారిస్తాను.**
**నా శ్రమ వ్యర్థం కాదు**
**ఒకవేళ వ్యర్థమైనా**
**ఆశించి ఫలం రాకపోయినా**
**నా యజమానుడా!**
**నువ్వు వేరే పనికి పిలిచే వరకూ**
**ఒళ్ళోంచి పని చేస్తాను.**
**విత్తులు వేసేకాలంలో దున్నక పోవడం**
**కోత కాలంలో పంటను గురించి విచారించడం**
**నా పని కాదు... శ్రమిస్తాను**
**నీకై నువ్వు నన్ను ఆపమన్న దాకా**
**నువ్వు వేరే పనికి నన్ను పిలిచే దాకా**
**చేయడానికి చేతనైనంత పని చేస్తాను**
**నా శ్రమ చూసి**
**నా పక్కన తోట పని వాడు**
**నన్ను చూసైనా ఒళ్ళు వంచుతాడేమో? •**

వి.శ్యామలా కృపారావు, టీచర్ మరియు ఎ.జి.జోన్‌లో గ్రాడ్యుయేట్‌గా ఉంటున్నారు




**Title:The Blood and the Spirit**
**Author: Andrew Murray**
**Language: English**
**Pages: 96**
**Price: 380/-**
**Publisher: Whitaker House**



**- D.SUDHAKAR**

**"The Power of the Blood of Jesus, the Word of God and the name of Jesus are the believers weapons of defence against the Devil."**

Many Christians do not always enjoy the blessings and power of Christ's blood because they do not clearly understand what the Blood accomplishes. His blood is the power by which He takes possession of us for Himself to sanctify us. All that is necessary for the more powerful operation of the Blood in us is that faith in it should become wider, brighter and stronger.

This Blood and the Spirit book explains about the mystery of Christ's blood as our precious source of Life and explains how that Christ's blood enables and protects us to accomplish our purpose in God. The Blood exercises it's full power through the Spirit and the Spirit manifests His full power through the Blood. The Blood and the Spirit are inseparable, for only through the Blood can the Spirit dwell in man. The author presented very interested thought provoking points on Christ Blood and it's hidden power, Spiritual, Divine reality, importance of Cross and Nature of Cross and about our Faith in Blood of Christ etc.. While reading this book we will enlarge our vision of what Christ's Blood has done and is still doing for us today and it will fill you with a true thanksgiving for Good Friday and Joyful appreciation of Easter Sunday.

Andrew Murray (1828-1917) was an amazing prolific Christian author. He lived and ministered as both a pastor and a writer in the towns and villages of South Africa. All of his publications were originally written in Dutch and then translated in to English. His writings were primarily written for the edification of the believers, building them up in faith ,love and prayer (Abide in Christ, Like Christ, With Christ in the School of Prayer books). Andrew Murray has greatly blessed the Christian world with the richness of his spiritual wisdom and his ability to see and answer the needs of God's people. •

**D.Sudhakar, Staff Coordinator, Suryapet**

# TREASURER'S REPORT

## కోశాధికారి కలం నుండి.....

**"అయినను ఇశ్రాయేలీయులు ఇంక ప్రతి ఉదయమున మనఃపూర్వకముగా అర్పణములను అతని యొద్దకు తెచ్చుచుండిరి" (నిర్గమ 36:3).**

ప్రియమైన **యు.ఇ.యస్.ఐ-టి.యస్** సభ్యులకు ప్రభు క్రీస్తు నామంలో శుభములు.

కోవిడ్-19 సెకండ్ వేవ్ మరింత భయంకరంగా ఉన్నది. మన సభ్యులు కూడా చాలామంది దీని బారినపడ్డారు. కాబట్టి బహు జాగ్రత్తగా ఉండవలసిన అవసరం ఎంతైన ఉంది. ఏది ఏమైనా మన భద్రత, స్వస్థత అన్ని క్రీస్తులోనే ఉన్నవని మర్చిపోకుండా ఆయన వైపు చూస్తూ ముందుకు సాగుదాం.

ప్రభు మహా కృపను బట్టి ఆర్థిక సంవత్సరం 2020-21ను మిగులుతో ముగించినందుకు ఆయనకే మహిమ. సభ్యులందరికి కృత్ఞతలు. ఈ మహమ్మారి దినాలలో మనలో చాలామందికి ఆర్థిక ఇబ్బందులు, సగం జీతం, అసలు జీతాలే లేకపోయినా అందరు ఎంతో త్యాగపూరితంగా, సంతోషంగా పరిచర్యకు ఇచ్చిన దానిని బట్టి గొప్ప దేవునిని స్తుతిస్తున్నాను. ఇంకొక గొప్ప విషయం ఏమిటంటే పరిస్థితులు భయంకరంగా ఉన్నప్పటికీ మన స్టడీ సెంటర్ నిర్మాణం పనులు మాత్రం దాదాపుగా పూర్తి చేసుకోగలిగాం. దైవజనుడైన మోషే కాలంలో ప్రత్యక్ష గుడారం నిర్మాణం విషయంలో ప్రజలు ఎలాగైతే ముందుకు వచ్చారో, "ఇశ్రాయేలీయులు ఇంక ప్రతి ఉదయమున మనఃపూర్వకముగా అర్పణములను అతని యొద్దకు తెచ్చుచుండిరి" అని వ్రాయబడినట్లు మన సభ్యులందరు కూడా ఈ పనికి, విద్యార్థి పరిచర్యలో ఇప్పుడు, రాబోయే తరాలకు ఉపయోగపడే ఈ ప్రత్యేకమైన పనిలో పాలుపంచుకొనడాన్ని బట్టి అభినందనలు తెలియజేస్తున్నాను. మనలో చాలామంది ఈ పనికి ఇచ్చిన విధానం, వారి అనుభవం, మిగిలిన వారికి ఎంతో సవాలు విసిరేదిగా ఉన్నది. విద్యార్థులు, గ్రాడ్యుయేట్స్ ఒక్కొక్కరుగా, కుటుంబాలుగా సమర్పించుకొని ప్రభు పనిలో పాలుపొందారు. చాల ఇజియఫ్‌లు వారి లోకల్ అకౌంట్‌ను జీరో చేసి పంపించారు. ఇది మంచి శుభసూచకం! దీనిని అలాగే కొనసాగించాలని కోరుతున్నాను.

మనమందరం ప్రార్థించిన విధంగా మార్చి 28, 2021న నూతన స్టేట్ ఆఫీస్ ప్రారంభోత్సవం జరిగింది. ప్రస్తుత స్టేట్ ఆఫీస్ స్టడీ సెంటర్ ప్రాంగణంలోకి మార్చబడింది. పరిచర్య అవసరమును బట్టి నూతన స్టాఫ్‌ను కూడా తీసుకున్నాం.

**స్తుతించండి:**

1. స్టాఫ్‌కు సకాలలో 100% జీతములు ఇవ్వగలిగిన దానిని బట్టి.
2. 2020-21 ఆర్థిక సంవత్సరాన్ని మిగులుతో ముగించినందుకు.
3. ఫీల్డ్, ఆఫీస్‌కు నూతన స్టాఫ్‌ను తీసుకున్న దానిని బట్టి.
4. స్టేట్ ఆఫీస్‌ను స్టడీ సెంటర్ ప్రాంగణంలోకి మార్చబడిన దానిని బట్టి.

**ప్రార్థించండి:**

1. ప్రతి నెల బడ్జెట్ రూ. 7.7 లక్షల కొరకు (పెరిగే అవకాశం ఉంది).
2. స్టేట్ ఆఫీస్‌కు కావలసిన వసతులను గురించి.
3. స్టడీ సెంటర్ నిర్మాణ పనులు పూర్తి చేయడానికి ఇంకా కావలసిన రూ. 8 లక్షల కొరకు.
4. 100 కెవిఏ ఎలక్ట్రికల్ ట్రాన్స్ఫార్మర్ పనులు సకాలంలో పూర్తవులాగున.


**ప్రశ్న:** నూతన స్టాఫ్‌ను తీసుకున్న దానిని బట్టి ఆర్థిక అవసరత ఎంత పెరగవచ్చు?
**జవాబు:** నెలకు సుమారు రూ. 60,000 అదనంగా అవసరం అవుతుంది. కాబట్టి అన్ని ఇ.జి.యఫ్‌లు గమనించవలసినదిగా మనవి.

ఇట్లు
క్రీస్తులో మీ సహోదరుడు
డి. అనీల్ కుమార్

| UESI - TS MONTHLY REQUIREMENT - Rs. 7.7 Lacs. | | | |
|---|---|---|---|
| Mar-21 | | | |
| **RECEIPTS** | **Rs.** | **PAYMENTS** | **Rs.** |
| General Contribution | 6,72,866.00 | Field Staff Salaries | 4,49,169.45 |
| Staff Support | 85,500.00 | Office Staff Salaries | 92,680.32 |
| | | Gratuity Fund | 13,434.60 |
| | | MUT | 4,600.00 |
| | | Repairs & Maintenance | 19,085.56 |
| | | UESI | 60,000.00 |
| | | NEGF | 3,000.00 |
| | | Bihar State Support | 16,000.00 |
| | | Tr. to Building Fund | 1,00,396.07 |
| **Total** | **7,58,366.00** | **Total** | **7,58,366.00** |
| | | | - |
| **UESI (Support from EGF's)** | **2,63,900.00** | **UESI** | **2,63,900.00** |

# ఏప్రిల్ '21 పజిల్

## యెహోషువ (20-24 అధ్యాయాలు)



అడ్డం:

3. సిప్పోరు కుమారుని పేరు ఏమిటి?
5. యెహోషువ రూబేనీయులను, గాదీయులతో పాటు ఎవరిని పిలిచి మోషే ఆజ్ఞాపించినదంతయు చేసియున్నారని చెప్పాడు?
9. మీ దేవుడైన యెహోవా మీ సహోదరులతో చెప్పినట్లు వారికి ఏమి కలుగజేసెను?
10. షిలోహు ఏ దేశములో ఉంది?
11. వంతు చీటి ఎవరి వంశముల పక్షముగా వచ్చెను?
13. యెహోవా సేవకుడైన మోషే ద్వారా సెలవిచ్చిన మాటచొప్పున రూబేనీయుల, గాదీయుల స్వాధీనపరచుకొనిన స్వాస్థ్యభూమి ఏది?
14. యెహోషువ ఇశ్రాయేలీయుల గోత్రముల వారినందరిని ఎక్కడ పోగుచేసెను?

నిలువు:

1. అర్బా కుమారుని పేరేమి?
2. ఫీనెహాసు తండ్రి ఎవరు?
4. ఎవరి ఎముకలను ఇశ్రాయేలీయులు ఐగుప్తు నుంచి తీసుకు వచ్చి షెకెములో పాతిపెట్టారు?
6. యెహోవా ఇశ్రాయేలీయుల విషయమై సెలవిచ్చిన మంచి మాటలన్నిటిలో ఒక్కటియైనను తప్పియుండలేదని వారు ఎలా ఎరుగుదరు?
7. యాజకుడైన అహరోను సంతానపు వారికి, వారి నరహంతకునికి ఆశ్రయ పట్టణం ఏది?
8. అహరోను కుమారుడైన ఎలియాజరు మృతిపొంది పాతిపెట్టబడిన స్థలం ఏది?
12. దేవుడైన యెహోవా ఇశ్రాయేలీయుల నిమిత్తం చేసినది ఏమిటి?

– డి.రాము,
లెక్చరర్, టి.ఎస్ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్
మరియు కరీంనగర్ డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్

❋ ❋ ❋ ❋ ❋ ❋ ❋ ❋ ❋ ❋ ❋ ❋ ❋ ❋

# మార్చి '21 పజిల్ జవాబులు

## యెహోషువ (12- 19 అధ్యాయాలు)

**విజేత**

1. పి. రాణి జగదీష్, మిర్యాలగూడ
2. యన్. శ్యామల అమర్, నాచారం జోన్
3. శారదా కిషోర్, ఏయు జోన్

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 గి | లా | దు | | | | | | | 2 యా | | |
| ల్గా | | | 3 యే | | 4 మ | | | | జ | | |
| లు | | 5 నిం | దు | మ | న | స్సు | తో | | క | | |
| | | | | | ష్షే | | | | ధ | | |
| | | 6 క | న | జు | | | 7 దా | | ర్మ | | |
| | | నా | | | | | నీ | | 8 ము | లా | బి |
| 9 రూ | బే | నీ | యు | లు | గా | దీ | యు | 10 లు | | | |
| | | యు | | | | | 11 లు | యు | తీ | ప్రా | న |
| | | లు | | | | | | నీ | | | |
| | | | | | | | | హ్యా | | | |
| | | | | | | | | 12 షి | లో | హం | |

Edited Printed and Published by Mr. Sudhir Kumar Gaddam for UESI-TS Publication Trust,
H. No: 6 - 68/36, Jangampet Village, Jinnaram Mandal, Sangareddy District, Pin-502319
Printed at Marvellous Printers, Nallakunta, Hyderabad.